ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

ఆదివారం | 05-07- 2026 సంపుటి: 17, సంచిక: 92, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆



## బొగ్గు గనుల వేలంలో కొత్త బ్లాకులు సాధించాలి

**సింగరేణి వాస్తవ పరిస్థితులను కార్మికులకు పారదర్శకంగా వివరించాలి**

**భవిష్యత్ సవాళ్లు, సంస్కరణల కోసం ప్రత్యేక కమిటీ**

**కోల్ గ్యాసిఫికేషన్‌లోనూ అడుగులు వేయాలి**

**ఉత్పత్తితో పాటు సంస్థ దీర్ఘకాలిక వృద్ధిపై దృష్టి సారించాలి**

**సింగరేణిపై ప్రత్యేక సమీక్షలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్, జూలై 4 (ప్రజాకలం) : దక్షిణ భారతదేశంలో ఏకైక ప్రధాన బొగ్గు ఉత్పత్తి సంస్థగా ఉన్న సింగరేణి దక్షిణాది ఇంధన శక్తిగా ఎదగాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రానున్న రోజుల్లో తన సేవలను మరింత విస్తృత పరచాలని, కొ త్త గనులు సాధించి పెరుగుతున్న దేశ ఇంధన అవసరాలకు తోడ్పాటును అందించాలన్నారు. భవిష్యత్ సవాళ్లు, సమస్కరణల కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కోల్ గ్యాసిఫికేషన్‌లోనూ సరికొత్త అడుగులు వేయాలని, ఉత్పత్తి పెంపుతో పాటు సంస్థ దీర్ఘకాలిక వృద్ధిపై దృష్టి సారించాలన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి సంస్థ పనితీరు, భవిష్యత్ కార్యాచరణపై అధికారులతో ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి సింగరేణి గనుల ఉత్పత్తి,

తరువాయి 2వ పేజీలో...

**మిడ్జిల్ మండలానికి**

# ప్రాణం ఇచ్చినా తక్కువే



## మిడ్జిల్ మండలాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత నాపై ఉంది

**మండలాన్ని అభివృద్ధి చేసి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకే ఆదర్శంగా తీర్చిదిద్దుతా**

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి**

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి 04: ఒకప్పుడు డార్క్ మండలం గా పేరొందిన మిడ్జిల్ మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తెలిపారు. శనివారం మహబూబ్నగర్ జిల్లా, మిడ్జిల్ మండలం లో నిర్వహించిన కృతజ్ఞతాభినందన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ జులై 4,2006న మిడ్జిల్ మండలం నుండి తన రాజకీయ జీవితం ప్రారంభమైందని, ఇక్కడి ప్రజలు తనను ఆశీర్వదించి జడ్పిటిసి గా గెలిపించినందునే ఈరోజు తను ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నానని తెలిపారు. మిడ్జిల్ మండలానికి గొప్ప చరిత్ర ఉందని, ఈ గడ్డ నుండి బూరుగుల రామకృష్ణారావు, జైపాల్ రెడ్డి, ధాప గోపాల్ రెడ్డి వంటి ఎందరో మహానుభావులు వచ్చారన్నారు. తన గెలుపు తనది కాదని మిడ్జిల్ మండల ప్రజలదాని అన్నారు. ఒకప్పుడు అత్యంత వెనుకబడిన మండలం గా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మిడ్జిల్, గట్టు మండలాలు డార్క్ మండలాలుగా మిగిలిపోయాయని, అలాంటి మిడిల్ మండలాన్ని అభివృద్ధి చేసి జిల్లా లోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు మండలాన్ని దత్తత తీసుకొని పర్యవేక్షించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కతో కోరారు. మిడ్జిల్ మండలాన్ని తీర్చిదిద్దే బాధ్యత తనపై ఉందన్నారు. తాను రాజకీయంగా మిడ్జిల్ నుండి వచ్చినప్పటికీ పదవి లేకపోయినా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ప్రజా సమస్యల కోసం పోరాటం చేశానని ,తాము అధికారంలోకి వచ్చాక ఎస్సీ వర్గీకరణను, మాదిగ ,మాల వర్గీకరణ చేశానని, 100 సంవత్సరాల సమస్య అయిన జనగణనలో కులగలను పూర్తి చేశానని, గ్రామాలు, ప్రాంతాలు, ప్రజలు కలిస్తేనే తెలంగాణ రాష్ట్రమని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అడిగిన వారందరికీ రేషన్ కార్డులు ఇచ్చామని, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇస్తున్నామని, నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇల్లు ఇచ్చామని, 21,000 కోట్ల రైతు రుణమాఫీ చేశామని , గత ప్రభుత్వం ఎనిమిదిన్నర లక్షల రూపాయల అప్పులను మిగిల్చి వెళ్లిందని అన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్




## సవాళ్లను ఎదుర్కొనేలా ఇండస్ట్రియల్ ఎకో సిస్టం

**అంతర్జాతీయ భాగస్వామ్యాలకు అత్యంత ప్రాధాన్యం**

**మంత్రి శ్రీధర్‌బాబుతో విక్టోరియా శాసన మండలి విప్ లీ టార్లామిస్ భేటీ**



హైదరాబాద్, జూలై 4 (ప్రజాకలం) : రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్ల ను ఎదుర్కొనేలా రాష్ట్రంలో ఇండస్ట్రియల్ ఎకో సిస్టంను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నా రు. ఈ క్రమంలో అంతర్జాతీయ భాగస్వామ్యా లకుతమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని చెప్పారు.

తరువాయి 2వ పేజీలో...

**అభివృద్ధి కార్యక్రమాల్లో**

## వేగం పెంచాలి

**క్యూర్ పరిధిలో అర్బన్ హౌసింగ్ కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి**

**రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలకు ఆధునిక శాశ్వత భవనాలు**

**ప్రభుత్వ ప్రాధాన్యతల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**అధికార యంత్రాంగానికి మంత్రి పొంగులేటి దిశానిర్దేశం**



హైదరాబాద్, జూలై 4 (ప్రజాకలం) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో వేగం పెంచాలని , ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

తరువాయి 2వ పేజీలో...

**అసెంబ్లీ పెట్టండి..**

# చర్చిద్దాం

**స్కాంల నుంచి డైవర్షన్ చేయడానికే ఈ డ్రామాలు**

**లంచాలు ఇచ్చి అప్పులు తేవడం సిగ్గుచేటు : హరీష్‌రావు**



హైదరాబాద్, జూలై 4 (ప్రజాకలం) : అప్పుల విషయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అబద్దాలు, అర్ధసత్యాలు చెప్పి మసిబూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేశారని, రంకెలు వేసినంత మాత్రాన అంకెలు మారవని మాజీమంత్రి హరీష్‌రావు విమర్శిం చారు. అన్నీ తెలిసి కూడా రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించారని, లేని అప్పులను ఉన్నట్లుగా చూపి గోబెల్స్ ప్రచారానికి పాల్పడ్డారని మండిపడ్డారు. ఇటీవల హడావుడిగా ప్రెస్‌మీట్ పెట్టి అప్పుల విషయంలో అర్థరహితంగా మాట్లాడారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికే రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న ఎఫ్ఆర్‌బీఎం, ఎస్పీవీ గ్యారంటీ రుణా లు మొత్తం కలిపి రూ.84,268 కోట్లు, 2023 డిసెంబర్ 7 నుంచి 2024 మార్చి 31 వరకు అంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తీసుకున్న ఎఫ్ఆర్‌బీఎం రుణాలు రూ.15,118 కోట్లు.. మొత్తం కలిపి రూ. 99,386 కోట్లు బీఆర్ఎస్ ప్రభుత్వ అప్పుల్లో కలిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తరువాయి 2వ పేజీలో...



**ప్రభుత్వ లక్ష్యాల అమలు**

## అధికారుల బాధ్యత

**- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**- జిల్లా అభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు**

పెద్దపల్లి,జూలై 04 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి) ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి ఫలాలను అర్హులైన ప్రజలకు పారదర్శకంగా అందించడంలో అధికారులు మరింత బాధ్యత, జవాబుదారీతనంతో పనిచేయాలని రాష్ట్ర ఐటీ,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కలెక్టర్ కోయ శ్రీహర్షలతో కలిసి ఆయన జిల్లా స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా వచ్చే ఫిర్యాదులు,వినతులపై అధికారులు అత్యంత మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,పరిష్కారం కాని పనులకు గల కారణాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని ఆదేశించారు.

జిల్లా స్థాయి లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'పై సమగ్ర శ్వేతపత్రం రూపొందించి, పెండింగ్‌లో ఉన్న అంశాలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలో యూరియా బుకింగ్ యాప్ అమలు తీరును అభినందించిన మంత్రి,సూపర్ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని,అలాగే ప్రభుత్వం ప్రకటించిన ఏడు రకాల వరి వంగడాలపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖను ఆదేశించారు.

తరువాయి 2వ పేజీలో...

## ఆపరేషన్ మధ్యలో చేతులెత్తేసిన డాక్టర్

**ఎంజీఎం నుండి తన సొంత హాస్పటల్ కి రిఫరల్**

**- అనంతరం ఆపరేషన్ కష్టమవుతుంది నిమ్స్ కి వెళ్లాలని సూచన**

**- పేషెంట్ ప్రాణాల మీదికి తెచ్చిన కాసుల కక్కుర్తి**

**- కూరపాటిలో వరస సంఘటనలు.. చర్యలకు వెనకాడుతున్న అధికారులు**

**- వరస ఘటనలు జరుగుతున్న ప్రైవేటు హాస్పిటల్స్ పై చర్యలు చేపట్టని అధికారులకు అంతా "మామూలే"**








హనుమకొండ జులై 4 ప్రజా కలం ప్రతినిధి హనుమకొండలోని కూరపాటి హాస్పిటల్ లో దారుణం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం శాయంపేట మండలం గోవిందపూర్ గ్రామానికి చెందిన లింగదరి రాజేశ్వరరావు వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. అనుకోకుండా ఒక రోజు కడుపులో నొప్పి రావడంతో ఎంజిఎం హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యారు. అక్కడి వైద్యులు ఆపరేషన్ చేశారు కానీ అక్కడే విధులు నిర్వహిస్తున్న కూరపాటి రమేష్ పేషెంట్ కు ఆపరేషన్లు పేగు కట్ అయిందని వెంటనే తమ సొంత క్లినిక్ కూరపాటి హాస్పిటల్ కు పేషెంట్ ను తరలిస్తే తిరిగి ఆపరేషన్ చేసి వైద్యం అందించి బాగు చేస్తానని పేషెంట్ బంధువులకు హామీ ఇచ్చాడు. దానితో పేషెంట్లు హన్మకొండలోనే కూరపాటి హాస్పిటల్ కు తరలించారు. కూరపాటి రమేష్ సర్జరీ చేస్తూ మధ్యలో బయటకు వచ్చి కుట్లు వేయడం ఇబ్బంది అవుతుంది వెంటనే పేషంటును నిమ్స్ ఆస్పత్రికి తరలించాలని సూచించారు. దానితో హుటా హుటేనా పేషంట్ బంధువులు పేషంటును నిమ్స్ ఆస్పత్రికి తరలించారు అక్కడ పేషెంట్ పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి వైద్యులు పేషెంట్ ను అడ్మిట్ చేసుకునేందుకు వెనకాడగా వెంటనే పరిస్థితి అర్థం చేసుకునే బంధువులు యశోద ఆసుపత్రికి తరలించి లక్షలాది రూపాయలు వెచ్చించి వైద్యం అందించామని తెలిపారు. వైద్యమే తెలియని కూరపాటి రమేష్ తమ ప్రాణాలతో చెలగాటమాడారని అన్నారు.

# మిడ్జిల్ మండలానికి ప్రాణం ఇచ్చినా తక్కువే

మొదటి పేజీ తరువాయి...

మిడ్జిల్ మండలానికి ప్రాణం ఇస్తానని ,జిల్లాలో ప్రతి ఎకరానికి సాగునీరు అందించడం, ప్రతి ఒక్కరికి విద్యను అందించే వరకు సేవ చేస్తానని అన్నారు .

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఒక జెడ్పిటిసిగా ప్రస్థానం మొదలుపెట్టి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం గొప్ప విషయం అని అన్నారు. ప్రజా సంక్షేమమే ఏజెండాగా తమ పరిపాలన కొనసాగుతున్నదని, పాలనంటే అధికారం కాదని, ప్రజల కోసం పాటుపడడమని, రాష్ట్రంలో కోటి 15 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని, 27 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం, భోజనం అందిస్తున్నామని, నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించామని, వడ్డీ లేని రుణా లో భాగంగా ప్రతి సంవత్సరం స్వయం సహాయక మహిళా సంఘాలకు 20 వేల కోట్లు ఇస్తున్నామని, ప్రజల అవసరాలు తీర్చడమే పరిపాలన అని అన్నారు.

స్థానిక శాసనసభ్యులు సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు.

రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర స్పోర్ట్స్ శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడారు.

మాజీ పార్లమెంట్ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి ,కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ,షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి, ఇతర శాసనసభ్యులు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ,ఒబెదుల్లా కొత్వాల్ ,సరితా తిరుపతయ్య, మాజీ శాసనసభ్యులు సంపత్ , జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, తదితరులు హాజరయ్యారు. అంతకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రూ. 47.08 కోట్లతో మిడ్జిల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 10 కోట్లతో ఊరుకొండపేట శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, రూ. 20 కోట్లతో పాత మిడ్జిల్ మండలంలోని 40 గ్రామ పంచాయతీల అభివృద్ధికి శంకుస్థాపన, ( ఈ 40 గ్రామాలు మండలాల పునర్విభజన తరువాత ప్రస్తుతం మిడ్జిల్ మండలంలో 24 గ్రామాలు, ఊరుకొండ మండలంలో 16 గ్రామాలుగా ఉన్నాయి). రూ. 17,08,45000 వ్యయంతో మిడ్జిల్ మండలంలో చెక్ డ్యామ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతేకాక మిడ్జిల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధ్యాపా గోపాల్ రెడ్డి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

# బొగ్గు గనుల వేలంలో కొత్త బ్లాకులు సాధించాలి

మొదటి పేజీ తరువాయి...

రవాణా, కొత్త గనులు వాటి ఉత్పత్తి వివరాలు, అనుమతుల స్థితిగతులపై గనుల వారీగా క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి పెంచడం కోసం అవసరమైన కొత్త బ్లాక్లను బొగ్గు శాఖ నిర్వహించే వేలం పాటలో పాల్గొని సాధించాలని పేర్కొన్నారు. దేశంలో విద్యుత్ అవసరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో రానున్న 10 నుంచి 15 సంవత్సరాలకు అనుగుణంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. దేశ ఇంధన రంగంలో ఇంకా సుదీర్ఘ కాలం బొగ్గు కీలక పాత్ర పోషించనున్నదని, కనుక బొగ్గు ఉత్పత్తిని గణనీయం గా పెంచడంపై దృష్టి సారించాలని, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూ, పని సామర్థ్యాన్ని మరింతగా పెంచే చర్యలు చేపట్టాలని సూచించారు. సంస్థ వాణిజ్యపరమైన విజయాలకే పరిమితం కాకుండా దేశ భవిష్యత్ ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక వ్యూహాలతో ముందుకు సాగాలని తెలిపారు. కంపెనీ అభివృద్ధికి, సంస్కరణల అమలుకు ఒక ప్రత్యేక కమిటీని నియమించుకోవాలన్నారు. సంస్థ అభివృద్ధికి తాము పూర్తి సహకారం అందిస్తామని కిషన్రెడ్డి హామీ ఇచ్చారు.

**గ్యాసిఫికేషన్పై దృష్టి సారించాలి**

దేశంలో కోల్ గ్యాసిఫికేషన్కు విస్తృత అవకాశాలు ఉన్నాయని కిషన్రెడ్డి పేర్కొన్నారు. దక్షిణ భారత దేశంలో ఉన్న ఏకైక ప్రభుత్వ రంగ బొగ్గు సంస్థగా ప్రారంభ దశలో చిన్న స్థాయిలో అయినా కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టు చేపట్టడంపై దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఫెర్టిలైజర్స్ తదితర పరిశ్రమలను దృష్టిలో ఉంచుకొని ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవటానికి కోల్ గ్యాసిఫికేషన్కు పూనుకోవాలన్నారు.

**ఎల్నినోకు ముందస్తు ప్రణాళిక**

దేశంలో ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండనున్న నేపథ్యంలో వ్యవసాయ, ఇతర పారిశ్రామిక రంగాల్లో విద్యుత్ వినియోగం తీవ్రంగా పెరిగే అవకాశం ఉందని కేంద్రమంత్రి కిషన్రెడ్డి అన్నారు. విద్యుత్ ఉత్పాద నకు తగినంత బొగ్గు అందించడానికి కోలిండియా తోపాటు సింగరేణి కూడా సంసిద్ధంగా ఉండాలనిపేర్కొన్నారు. బొగ్గు ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలను ముందుగానే బలోపేతం చేసి విద్యుత్ ఉత్పత్తికి నిరంతర ఇంధన సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. బొగ్గు ఉత్పత్తి పెంపునకు అనుగుణంగా రవాణా వ్యవస్థను కూడా బలోపేతం చేయాలని మంత్రి ఆదేశించారు. రవాణా కాంట్రా క్టులను వేగంగా ఖరారు చేయాలన్నారు. సింగ రేణి అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని కేంద్రమంత్రి కిషన్రెడ్డి పేర్కొన్నారు. సంస్థ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికల్లో ఉద్యోగులను భాగస్వాములు చేసి, వారి విశ్వాసాన్ని మరింత పెంపొందించాలన్నారు. ప్రతీ ఉద్యోగి సంస్థ విజయాన్ని తన విజయంగా భావించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# అసెంబ్లీ పెట్టండి.. చర్చిద్దాం

మొదటి పేజీ తరువాయి...

2023 డిసెంబర్7 నాటికి ప్రభుత్వంపై ఉన్న మొత్తం బకాయి రుణాలు రూ. 5,16,881 కోట్ల నుంచి తీసివేస్తే రాష్ట్రానికి ఉన్న అప్పు కేవలం రూ. 4,17,495 కోట్లు మాత్రమేనని హరీశ్రావు స్పష్టం చేశారు. కార్పొరేషన్ రుణాలు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం ఉండదన్నారు. అప్పుల విషయంలో మంత్రి జూపల్లి సవాల్ చేసి తోక ముడిచిన తీరును యావత్ తెలంగాణ సమాజం చూసిందని, ఆ అవమానం నుంచి ఎలాగైనా బయటపడాలనే భావనతో, ఆత్మరక్షణలో భాగంగా అప్పులపై 'భట్టి' తప్పుడు లెక్కలు వండి వార్చారని మండిపడ్డారు. వేం అప్పుల విషయంలో స్పష్టంగా ఉన్నామని, మీ లాగా పూటకో మాట, ఇష్టం ఉన్నట్లు లెక్కలు చెప్పడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలోనైనా, బహిరంగ సమావేశాల్లోనైనా, ప్రెస్మీట్లోనైనా మాది ఒకటే మాట అన్నారు. శనివారం తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడారు. ఆదాయవనరులు సమకూర్చుకోవడంలో అపారమైన అనుభవం ఉన్న కాంగ్రెస్ పార్టీకి అది పెద్ద సమస్య కాదన్న భట్టి.. హామీలు ఎందుకు అమలు చేయడం లేదు.. మీ అపారమైన అనుభవం ఏమైందని ప్రశ్నించారు.

కరోనా వచ్చినా, ఎకానమీ డౌన్ అయినా.. కేసీఆర్ ఏనాడూ రాష్ట్రాన్ని దివాళా తీయించలేదని గుర్తు చేశారు. మరి ఇప్పుడు కరోనా, పెద్ద నోట్ల రద్దు లేకున్నా.. మీ సీఎం ఎందుకు దివాళా దివాళా అని మాట్లాడుతున్నరు?, నన్నెవరూ నమ్ముతలేరు, అప్పు పుడతలేదు.. అపాయింట్మెంట్ దొరకట్లేదు. దొంగను చూసినట్టు చూస్తున్నారు.. అని ఎందుకు దిగజారి మాట్లాడుతున్నారని అని ప్రశ్నించారు. మీ అపారమైన అనుభవం కమీషన్లు దండుకోవడానికి తప్ప రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడలేదన్నారు.

ఫైనాన్స్ మినిస్టర్ అయ్యి ఉండి కూడా చూసుకోకుండా ఎవరో తయారు చేసిన నోట్ చదివి, ఆ విధంగా అబద్దాలు మాట్లాడొచ్చ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను హరీశ్రావు ప్రశ్నించారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు 8,21,651 కోట్లు అని అదే కట్టు కథ చెప్పారని మండిపడ్డారు. ఎన్ని కలిపినా వాళ్లు చెప్పిన రూ. 8,21,651 కోట్లు నిండటం లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పుల గురించి కాగ్ రిపోర్టు కుండబద్దలు కొట్టినట్లు చెప్పిందన్నారు.

2024 మార్చి నాటికి ప్రభుత్వమే చెల్లించే ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ రూ. 1,20,944 కోట్లు కాగా, ఇందులో భట్టి చెప్పిన డాక్యుమెంట్లో 2014 జూన్ 2 నాటికి ప్రభుత్వం చెల్లించే ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ రూ. 11,609 కోట్లు తీస్తే రూ. 1,09,335 కోట్లు ఉంటుందని వివరించారు. మిషన్ భగీరథ, కాళేశ్వరం, సీతారామ, స్కీములకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు అక్షరాల రూ. 4,10,819 కోట్లు అని కాగ్ స్పష్టం చేసిందని వెల్లడించారు.

అసెంబ్లీలో విడుదల చేసిన శ్వేతపత్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వంతో సంబంధం లేనివి కలిపి అప్పు రూ. 6,71,757 కోట్లు అని చెప్పారని పేర్కొన్నారు. మీరు ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టిని మరలించడం కోసం, మీ స్కామ్ల నుంచి డైవర్షన్ చేసేందుకు అప్పుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

భట్టి విక్రమార్క రూ. లక్ష 77 వేల కోట్ల అప్పు తెచ్చినం అంటారు.. 2026 మార్చి 18న అసెంబ్లీలో సీఎం రేవంత్రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఎఫ్ఆర్బీఎంతో పాటు, అన్ని రకాల అప్పులు, 2026 ఫిబ్రవరి 28 నాటికి అన్ని కలిపి రూ. 3,47,294 కోట్లు అని స్వయంగా ప్రకటించారని.. నాలుగు నెల్లలో అప్పు ఎట్ల తగ్గిందని ప్రశ్నించారు. జూన్ 30 నాటికి పబ్లిక్ డొమైన్ ఉన్న లెక్కల ప్రకారం, 31 నెలల్లో రేవంత్ రెడ్డి చేసిన మొత్తం అప్పు 4.50 లక్షల కోట్లు అని తెలిపారు.

**లంచాలు ఇచ్చి అప్పులు తెస్తున్నరు**

ప్రభుత్వమే అప్పుల కోసం బ్రోకర్లకు లంచాలు ఇచ్చే పరిస్థితికి దిగజారిందని, అందుకే రేవంత్రెడ్డిని ప్రజలు దొంగలా చూస్తున్నారని హరీశ్రావు ఎద్దేవా చేశారు. టీజీఐఐసీ భూములను కుదువపెట్టి రూ. 10వేల కోట్ల అప్పు తేవడానికి బ్రోకరేజ్ చార్జీ రూ. 170 కోట్లు చెల్లించారని, మొత్తం రూ. 30 వేల కోట్లకు గాను అక్షరాల రూ. 510 కోట్లు ఇచ్చారని ఆరోపించారు. దీన్ని బ్రోకరేజ్ అంటరా? లంచం అంటరా? ఏమంటరో ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు.

ఈ విధంగానే మూడు హైదరాబాద్ కార్పొరేషన్లు, డిస్కంలు, హెచ్ఎండబ్ల్యూఎస్ ద్వారా మరో రూ. 70,000 కోట్ల అప్పు తేవాలని టార్గెట్ పెట్టుకున్నారని, దీనికోసం రేవంత్రెడ్డి బ్రోకర్లకు ఇచ్చే లంచం రూ. 1,200 కోట్లు అని ఆరోపించారు. బాండ్ల ముసుగులో ఇదంతా చేస్తున్నారని, బొందల గడ్డకు కూడా జాగ లేకుండా ఖతం పట్టిస్తున్నారని మండిపడ్డారు.

**రూ. 4.17లక్షల కోట్లతో ఇవి చేశాం**

మేము తీసుకొచ్చిన రూ. 4.17 లక్షల కోట్లతో కాళేశ్వరం, మిషన్ భగీరథ, పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, సీతారామ ప్రాజెక్టు, దేవాదుల ప్రాజెక్టు, సమ్మక్క సాగర్, రైతుబంధుకు రూ. 72,972 కోట్లు, రైతు బీమాకు రూ. 6,800 కోట్లు, రైతు రుణమాఫీ రూ. 29 వేల కోట్లు, ఉచిత కరెంట్కు రూ. 61 వేల కోట్లు, గొర్రెల పంపిణీకి రూ. 5 వేల కోట్లు, మీరు కూర్చుంటున్న సచివాలయం, పటిష్టమైన భద్రత కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, జిల్లాకు ఒక నర్సింగ్ కాలేజీ, జిల్లాకు ఒక కలెక్టరేట్ కట్టామని హరీశ్రావు వివరించారు. బొగ్గు మాయంపై సింగరేణి విజిలెన్స్ విచారణ చేయిస్తామని భట్టి అనడం.. దొంగకే తనకు తానుగా విచారణ చేసుకోమని చెప్పినట్లుందని ఎద్దేవా చేశారు. రూ. వెయ్యి కోట్ల సోలార్ పవర్ స్కాం, పాకిస్థాన్ బార్డర్ జైసల్మేర్లో సోలార్ ప్లాంట్ స్కాం గురించి, సింగరేణిలో ఎక్స్ ప్లోసివ్ స్కాం, డీజిల్ స్కాం, జైపూర్ పవర్ ప్లాంట్, ఎక్స్ ప్లోజివ్స్ కుంభకోణాల గురించి ఎందుకు మాట్లాడటం లేదు? ఎందుకు సమాధానం చెప్పడం లేదని ప్రశ్నించారు. చేతనైతే పాలన మీద దృష్టి పెట్టాలని హితవు పలికారు.

# సవాళ్లను ఎదుర్కొనేలా ఇండస్ట్రియల్ ఎకో సిస్టం

మొదటి పేజీ తరువాయి...

విక్టోరియా(ఆస్ట్రేలియా) శాసనమండలి ప్రభుత్వ విప్ లీ టార్లామిస్ శనివారం సచివాలయంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ భేటీలో ప్రధానంగా 'తెలంగాణ మధ్య వాణిజ్య, సాంకే తిక సహకారంపై చర్చించారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్, స్టార్టప్ ఎకోసిస్టమ్, విద్య, నైపుణ్యా భివృద్ధి, అడ్వాన్స్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, గేమింగ్, విజువల్ ఎఫెక్ట్స్, యాని మేషన్, ఎంటర్టైన్మెంట్ తదితర రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా తెలంగాణను 'గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ డెస్టినేషన్'గా తీర్చి దిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలను మంత్రి శ్రీధర్బాబు వివరించారు. పారిశ్రామికాభివృద్ధికి తెలంగాణ అత్యంత అనుకూలమని, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా స్థానిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని కోరారు. 'తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నాం. ఏయే అంశాల్లో కలిసి పని చేసేందుకు అవకాశాలున్నాయో గుర్తించి.. ఆ దిశగా సమగ్ర రోడ్డు మ్యాప్ను సిద్ధం చేసుకుని ముందుకెళ్తాం'అని టార్లామిస్ పేర్కొ న్నారు.

# ప్రభుత్వ లక్ష్యాల అమలు అధికారుల బాధ్యత

మొదటి పేజీ తరువాయి...

అభివృద్ధి పనుల కోసం చేపట్టే భూసేకరణ ప్రక్రియను రైతులకు ఇబ్బంది లేకుండా పారదర్శకంగా పూర్తి చేయాలని పేర్కొంటూ,జిల్లా పరిపాలన సమర్థవంతంగా సాగుతోందని కలెక్టర్ మరియు అధికారుల బృందాన్ని మంత్రి అభినందించారు.

**సన్న వరి సాగుతో అధిక లాభాలు**
**-ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు**

వానాకాలంలో సన్న రకాల వరి సాగు చేసిన రైతులకు ప్రభుత్వం అందిస్తున్న బోనస్ ద్వారా వచ్చిన అదనపు ఆదాయం,గత ప్రభుత్వం రైతుబంధు కింద అందించిన మొత్తాన్ని మించిందని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు.రైతులు మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న సన్న రకాల వరిని సాగు చేసి అధిక లాభాలు పొందాలని పిలుపునిచ్చారు.మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న ఏడు రకాల వరి వంగడాలను ప్రభుత్వం ముందుగానే గుర్తించి వాటికి బోనస్ ప్రకటించిందని తెలిపారు. రైతులు కూడా ఆయా ఏడు రకాల వరి వంగడాలనే సాగు చేసి ప్రభుత్వ ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గతంలో రైతులు ధాన్యం విక్రయించిన తర్వాత కూడా 45 రోజుల వరకు చెల్లింపులు అందని పరిస్థితులు ఉండేవని, ప్రస్తుతం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పర్యవేక్షణలో ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపే రైతుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం నేరుగా నగదు జమ చేస్తోందని తెలిపారు.రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ అందిస్తూ వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని,రైతులు నాణ్యమైన విత్తనాలతో ప్రభుత్వం సూచించిన వరి వంగడాలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని ప్రభుత్వ విప్ పిలుపునిచ్చారు.

**పారదర్శకంగా పథకాల అమలు**
**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అత్యంత పారదర్శకంగా, నిబద్ధతతో అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఈ మేరకు జిల్లా అభివృద్ధిపై ఆయన సమగ్ర వివరాలను వెల్లడించారు.వ్యవసాయ రంగంలో సాంకేతికతను జోడిస్తూ,యూరియా యాప్ వినియోగం ద్వారా పంపిణీలో పారదర్శకతను పెంచామని, దీనివల్ల గత యాసంగిలో యూరియా వినియోగం19 శాతం తగ్గిందని ఆయన పేర్కొన్నారు.వానాకాలానికి అవసరమైన నిల్వలు సిద్ధంగా ఉన్నాయని,గతేడాది రికార్డు స్థాయిలో 4.46 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి రూ. 1,057 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.అలాగే ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు.గృహ నిర్మాణ రంగంలో ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడతలో 6,276 ఇళ్లను మంజూరు చేసి,1,909 గృహప్రవేశాలు పూర్తి చేశామని,లబ్ధిదారులకు రూ. 130.24 కోట్లు అందజేశామని తెలిపారు.రెండో విడత కోసం అర్హుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేశామన్నారు.మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మంచిర్యాల-వరంగల్ గ్రీన్ఫీల్డ్ జాతీయ రహదారి,శ్రీపాద మార్గం-మంథని నాలుగు లైన్ల రహదారి వంటి ప్రధాన ప్రాజెక్టులకు భూసేకరణ వేగంగా జరుగుతోందని చెప్పారు.ఎలిగేడు వద్ద ప్రపంచ స్థాయి గోదాముల నిర్మాణానికి భూమి కేటాయించామని వివరించారు.విద్య,వైద్య రంగాల్లో జిల్లా అగ్రగామిగా నిలుస్తోందని పేర్కొంటూ,పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి రాష్ట్రస్థాయి అవార్డులు సాధించిందని,రామగుండం మెడికల్ కళాశాల హాస్టల్,మంథని ఆసుపత్రి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదును జిల్లాలో విజయవంతంగా అమలు చేసి రాష్ట్రవ్యాప్త మార్గదర్శకంగా నిలిచామని కలెక్టర్ చెప్పారు.సంక్షేమంలో భాగంగా ప్రతి నెలా ఉచిత సన్నబియ్యం పంపిణీ,అర్హులకు కొత్త రేషన్ కార్డుల మంజూరు,ఉపాధి హామీ పథకం కింద 14 లక్షలకు పైగా పని దినాల కల్పన చేపట్టామని తెలిపారు.పెద్దపల్లిని బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడం,అంగన్వాడీల ద్వారా పోషకాహార పర్యవేక్షణ వంటి సామాజిక బాధ్యతలను సమిష్టిగా నెరవేరుస్తున్నామన్నారు.మున్సిపాలిటీల్లో అమృత్, టీయూఎఫ్ఐడీసీ పథకాల ద్వారా తాగునీరు,సీసీ రోడ్లు,డ్రైన్లు వంటి మౌలిక వసతుల పనులు తుది దశకు చేరుకున్నాయని,మెగా జాబ్ మేళాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని కలెక్టర్ వివరించారు.సమీక్ష సమావేశానికి ముందు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్,ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు,జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్లో తెలంగాణ ఉద్యమ అమరవీరులు దొడ్డి కొమురయ్య,మాజీ ముఖ్యమంత్రి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ,జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి,ఆర్ డి వో లు సురేష్,గంగయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎ.అన్నయ్య గౌడ్,రామగుండం మేయర్ మహంకాళి స్వామి,పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్.మల్లయ్య,జిల్లా అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల్లో వేగం పెంచాలి

మొదటి పేజీ తరువాయి...

క్యూర్ పరిధిలో అఫర్డబుల్ ఎల్ఐజి అర్బన్ హౌసింగ్ స్కీమ్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణంపై శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ "గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా పేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న సంకల్పంతో గ్రామీణ ప్రాంతాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతమైంది. ఇది దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఇదే స్ఫూర్తిని క్యూర్ పరిధిలో చేపట్టబోయే అఫర్డబుల్ ఎల్ఐజి అర్బన్ హౌసింగ్ పై కూడా చూపించాలి. క్యూర్ పరిధి లో పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా నియోజకవర్గాన్ని యూనిట్గా తీసుకొని పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలో ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆలోచనల మేరకు రెవెన్యూ, హౌసింగ్ విభాగాల అధికారులు సమిష్టిగా సమన్వయంతో పనిచేయాలి.

వీలైనంత త్వరితగతిన పేదలకు ఇళ్లు అందించే విధంగా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఇప్పటికే ఖరారైన స్థలాలలో పొజిషన్ తీసుకొని ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన కార్యాచరణను వేగవంతంగా రూపొందించాలి. ఇంకా కొన్ని నియోజకవ ర్గాలలో స్థలాలను గుర్తించి తక్షణమే ఖరారు చేయాలి. క్యూర్ పరిధిలోని 26 నియోజకవ ర్గాలకు గాను ప్రతి నియోజకవర్గంలో తొలి విడతలో 500 ఇళ్లు నిర్మిస్తున్నాం. ఈ ఇళ్లకు సంబంధించి టెండర్లను వీలైనంత త్వరలో ఖరారు చేస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా పది ఆర్డీవో, 107 తహశీల్దార్, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్కు సంబంధించి రెండు డిఐజి , నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్, 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాల యాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నాం. ఈ భవనాలన్నీ ఒకే డిజైన్లో ఉంటాయి.

ఈ భవనాలన్నీ ఒకే నమూనాలో, ఆధునిక సదుపాయాలతో, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా నిర్మిస్తున్నాం. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఆదా, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో సోలార్ పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తాం" అని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి వి.పి. గౌతమ్, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం సమన్వయం

**వానాకాలం సాగు, ప్రజారోగ్య పరిరక్షణకు అన్ని శాఖలు సమష్టిగా పనిచేయాలని సీఎస్ సంజయ్ జాజు ఆదేశం**

**వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

**నకిలీ విత్తనాలు, ఎరువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు.. రైతు రిజిస్ట్రీ పూర్తి చేయాలని సూచన**

**సీజనల్ వ్యాధుల నివారణ, పాఠశాలల్లో నాణ్యమైన భోజనం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి**




రంగారెడ్డి : రాష్ట్రంలో వానాకాలం-2026 సాగు సీజన్ను విజయవంతంగా నిర్వహించడంతో పాటు ప్రజారోగ్య పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వ్యవసాయం, ప్రజారోగ్యం, విద్య, తాగునీరు, సాగునీరు, ఉద్యానవనం, రైతు రిజిస్ట్రీ, పంటల వైవిధ్యీకరణ తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో 138.49 లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యాన్ని నిర్దేశించామని, రైతులకు అవసరమైన 99.13 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నకిలీ విత్తనాలపై ప్రభుత్వం ప్రత్యేక నిఘా కొనసాగిస్తోందని, ఇప్పటికే భారీ మొత్తంలో నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకుని పలువురిని అరెస్టు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. జూలై నెలకు అవసరమైన ఎరువులను ముందుగానే నిల్వ ఉంచడంతో పాటు యూరియా అక్రమ రవాణా, అధిక ధరలకు విక్రయాలు, నిల్వల దాచివేతపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు రైతు రిజిస్ట్రీలో అర్హులైన ప్రతి రైతు పేరును నమోదు చేయాలని సూచించారు. వరి సాగుతో పాటు పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాలు, ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రాధాన్యం ఇవ్వాలని, సూక్ష్మ సాగునీటి పథకాలను వేగంగా అమలు చేయాలని సూచించారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నియంత్రణకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, కంట్రోల్ రూమ్లు, ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహిస్తూ దోమల నివారణ, లార్వా నిర్మూలన, ఫాగింగ్, పారిశుద్ధ్య కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాలను నాణ్యతతో అమలు చేయాలని, పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఫేషియల్ రికగ్నిషన్ ఆధారంగా ఆహార అవసరాలను అంచనా వేసి ఆహార వ్యర్థాలను తగ్గించడంతో పాటు డిజిటల్ డ్యాష్బోర్డ్ ద్వారా పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నియంత్రణకు వైద్య ఆరోగ్య శాఖ, స్థానిక సంస్థలు, గ్రామస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది గ్రామస్థాయిలోనే అనుమానిత కేసులను గుర్తించి సకాలంలో చికిత్స అందించాలని, ప్రతి వారం సమీక్షలు నిర్వహించాలని సూచించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాల అమలులో నాణ్యత, పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం విద్యార్థుల ప్రవేశాలను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతు భరోసా, రైతు రిజిస్ట్రీ, ఎరువుల లభ్యత, సాగు సీజన్కు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూలై 15, జూలై 30 లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకుని, ప్రతి వారం శాఖల వారీగా పురోగతిని సమీక్షిస్తూ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్యామల, ఉద్యానవన శాఖ అధికారి సురేశ్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంక్య నాయక్ తో పాటు ఇరిగేషన్, అధికారులు పాల్గొన్నారు.

## “ప్రజా కలం” వార్తకు స్పందన..!

**- చెత్త కుప్పలు తొలగించిన మున్సిపల్ అధికారులు..!!**

**- కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు**




ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
03 Jul 2026 - Page 4
ఇలా అయితే రోగాలు రావా..?
వార్డుల్లో చెత్త కుప్పలు..! - కుప్పలు తొలగించడంలో ఆలస్యం - ఆందోళన వ్యక్తం చేస్తున్న కాలనీ ప్రజలు

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 4 (ప్రజా కలం) పట్టణంలోని పలు వార్డుల్లో చెత్త కుప్పలు పేరుకుపోయి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై “ప్రజా కలం” దిన పత్రిక లో శుక్రవారం ప్రచురించిన వార్తకు కథనంకు మున్సిపల్ అధికారులు స్పందించారు. వార్త వెలువడిన కొన్ని గంటల్లోనే సంబంధిత ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ సిబ్బంది చెత్త తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టారు. వెంటనే చెత్త తొలగింపుతో స్థానికుల్లో ఆనందం వెల్లువిరిసింది. ఇకపోతే ఇటు ప్రజల సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన ప్రజా కలం దిన పత్రికకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా తక్షణ చర్యలు తీసుకున్న మున్సిపల్ అధికారులను కూడా అభినందించారు. ఇకపై కూడా వార్డుల్లో చెత్త సేకరణను క్రమం తప్పకుండా నిర్వహించి, దోమల నివారణ చర్యలు చేపట్టి ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## నూతన గ్రంథాలయ ఏర్పాట్లు పరిశీలన



రుద్రంగి, జూలై 04, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం బడితండా గ్రామానికి నూతన గ్రంథాలయం మంజూరు కాగా గ్రంథాలయ ఏర్పాట్లను జిల్లా గ్రంథాలయ సంస్థ చెర్మెన్ సత్యనారాయణ గౌడ్ శనివారం పరిశీలించారు. అనంతరం అధికారులకు, గ్రామస్థులకు ఆయన పలు సూచనలు చేసారు. గ్రంథాలయ ఏర్పాటుకు సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాష్ట్ర కోఆపరేటివ్ చెర్మెన్ మానాల మోహన్ రెడ్డికి గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రంథాలయ చెర్మెన్ వెంట సంస్థ కార్యదర్శి శంకరయ్య, సర్పంచ్ రాందాసు, ఉపసర్పంచ్ సరోజ వినోద్, వీడిసి చెర్మెన్ మదన్ నాయక్, వైస్ చెర్మెన్ ప్రకాష్, రిటైర్డ్ ఏడిఈ భూక్యా లక్ష్మన్ నాయక్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు ఘనంగా జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం జూలై 4 (ప్రజా కలం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గౌరవనీయులు రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ మరియు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు జన్మదిన వేడుకలను ఇబ్రహీంపట్నం నందు మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇబ్రహీంపట్నం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, ఏలాలవెంకట్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసీలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మండల సర్పంచులు ఉపసర్పంచులు వార్డు మెంబర్లు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాలో వున్నా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద గర్భిణులకు కొండంత భరోసా

**-ఇకనుండి ప్రతీ గర్భిణికి కాన్పు ఉచితమే**

**-విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు స్వరూప్ కిరణ్**

పెద్దపల్లి,జూలై 04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మహిళాలోకానికి ఆరోగ్య భరోసా కల్పించడానికే ఉచిత ప్రసవ పథకాన్ని అమలు చేస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్ స్పష్టం చేశారు.విశ్వహిత సేవా ట్రస్ట్ ఆద్వర్యంలో పెద్దపల్లిలోని ప్రియాంక మెటర్నిటీ ఆసుపత్రి వైద్యులు గర్భిణి మహిళకు తొలి ఉచిత ప్రసవం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ నేతృత్వంలో ఇప్పటి వరకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని దీనిలో భాగంగా ప్రియాంక మెటర్నిటీ ఆసుపత్రి యాజమాన్యం సైతం తమతో కలిసి సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.సేవా దృక్పధంతో ప్రవేశపెట్టిన ఉచిత ప్రసవ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని స్వరూప్ కిరణ్ గౌడ్ కోరారు.జగిత్యాల జిల్లా మానాలా గ్రామానికి చెందిన స్వరూపారాణి అనే మహిళ పండంటి ఆడబిడ్డకు జన్మించిందని,తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని ఆయన తెలిపారు.



# ప్రతి జిల్లాకు స్పష్టమైన లక్ష్యాలు ఉండాలి

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

**- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్**

పెద్దపల్లి,జూలై-04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రాష్ట్ర,జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి జిల్లాకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని,వాటి సాధన దిశగా కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.వ్యవసాయం, తాగునీరు,ఆరోగ్యం,సాగునీరు,విద్య,వాతావరణ పరిస్థితులపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ చిన్న జిల్లాలు పరిపాలనా సౌలభ్యానికి తోడ్పడతాయని,సమష్టి కృషితో ఆరు నెలల్లో గణనీయమైన మార్పు తీసుకురావచ్చని సంజయ్ జాజు స్పష్టం చేశారు.వర్షపాత లోటును దృష్టిలో ఉంచుకుని రైతులకు వ్యవసాయ సూచనలు,వాతావరణ హెచ్చరికలను,తెలుగు భాషలో వ్యవసాయ సూచనలు ఎస్ఎంఎస్‌ల ద్వారా చేరవేయాలని,యూరియా నిల్వలపై పర్యవేక్షణ,ఆయిల్‌పామ్ సాగు,బోనస్ సన్న వరి వంగడాల విస్తరణతో పాటు కూరగాయల సాగును ప్రోత్సహించాలని



సూచించారు.

సీజనల్ వ్యాధుల నివారణకు శుక్రవారం డ్రై డే నిర్వహణ,గురుకులాలు, హాస్టళ్లలో పారిశుద్ధ్యం,గర్భిణుల పర్యవేక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని కోరారు.

తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని,జూలై 1 నుండి అమల్లోకి వచ్చిన వీబీజీఆర్‌ఏఎంజీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని,అలాగే పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం,అల్పాహార పథకాల నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని ప్రధాన కార్యదర్శి దిశానిర్దేశం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి శారద,జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కల్పన,రెవెన్యూ డివిజనల్ అధికారులు గంగయ్య,సురేష్,ఇన్‌ట్రా ఈఈ శ్రీనివాస్,నీటిపారుదల శాఖ ఈఈ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట

**- నూతన అంబులెన్స్‌ను ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



పెద్దపల్లి,జూలై 04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

అత్యవసర వైద్య సేవలను ప్రజలకు మరింత వేగవంతంగా మరియు నాణ్యంగా అందించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా,పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నూతనంగా సమకూర్చిన అత్యాధునిక అంబులెన్స్‌ను రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్,ప్రభుత్వ విప్,శాసనసభ్యులు విజయ రమణారావు,రామగుండం శాసనసభ్యులు ఠాకూర్ మక్కాన్ సింగ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష లతో కలిసి శనివారం లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ప్రాణం విలువైనదని,సంక్షోభ సమయంలో వైద్య సేవలు సకాలంలో అందడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు.ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలను చేరువ చేయడమే ప్రభుత్వ ధ్యేయమని,అందుకు అనుగుణంగానే జిల్లాలోని వైద్య మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు.ఈ అంబులెన్స్ అందుబాటులోకి రావడంతో అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు మెరుగైన ప్రథమ చికిత్స అందించి,సకాలంలో ఆసుపత్రికి తరలించే వీలు కలుగుతుందని,ప్రజాప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఈ అంబులెన్స్ నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూస్తామని,ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జిల్లా ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**- సీఎంఆర్ఎఫ్,కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ**

పెద్దపల్లి,జూలై 04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రజారోగ్యం,సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని, ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్నామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన నియోజకవర్గంలోని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటు,పెద్దపల్లి మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విజయ రమణారావు మాట్లాడుతూ వైద్యాన్ని, సంక్షేమాన్ని,అభివృద్ధిని తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలుగా భావిస్తోందని స్పష్టం చేశారు.ముఖ్యంగా అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఎందరో పేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని, అదేవిధంగా ఆడబిడ్డల పెళ్లిళ్లు పేద కుటుంబాలకు భారం కాకూడదనే ఉద్దేశంతో కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని,అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల అమలులో గత బీఆర్ఎస్ పాలన కంటే తమ



ప్రభుత్వం ఎంతో ముందుందని ఆయన వ్యాఖ్యానించారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ,ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారని కొనియాడారు.పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నామని, అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు అర్థం లేని ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పనులకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, రాబోయే రోజుల్లోనూ కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య,డిప్యూటీ తహసీల్దార్ విజేందర్,మార్కెట్ చైర్మన్ కూర మల్లారెడ్డి తో పాటు స్థానిక కౌన్సిలర్లు,సర్పంచులు,ఉప సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కనువిప్పు కోసమే కేటీఆర్ పర్యటన

**- కన్నెపల్లి పంపుహౌజ్‌ను సందర్శనను విజయవంతం చేయండి**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



పెద్దపల్లి,జూలై 04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

గోదావరినదిలో వృధాగా పోతున్న నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కన్నెపల్లి పంపుహౌజ్ పర్యటన చేపట్టినట్లు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలిపారు.ఈ నెల 05న కేటీఆర్ పర్యటన నేపధ్యంలో ఆయన కన్నెపల్లి పంపుహౌజ్‌ను సందర్శించిన అనంతరం పుట్ట మధూకర్ మాట్లాడుతూ మేడిగడ్డ బరాజ్ పిల్లర్లు దెబ్బతిన్నాయన్న సాకుతో ప్రభుత్వం రెండేళ్లుగా ప్రాజెక్టులో నీళ్లు ఆపడం లేదన్నారు.మేడిగడ్డ బరాజ్‌కు సంబంధం లేకుండా కన్నెపల్లి పంపుహౌజ్ ద్వారా నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందని,ప్రతి రోజు ఒక టీఎంసీ నీరు వృదాగా పోతున్నా ముఖ్యమంత్రి,స్థానిక ఎమ్మెల్యే చోద్యం చూస్తున్నారని అన్నారు.రెండేళ్లుగా ప్రాజెక్టుల్లో నీళ్లు ఆపకపోవడం మూలంగా ఈ ప్రాంతంలో భూగర్భజలాలు అడుగంటి పోయి రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని,ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కన్నెపల్లి పంపుహౌజ్ సందర్శన చేపట్టినట్లు ఆయన వివరించారు.కేటీఆర్ పర్యటన సందర్భంగా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## తల్లీబిడ్డల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

**- జూలపల్లి సర్పంచ్ పాఠకుల అనూష**



జూలపల్లి,జూలై 04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ఆరోగ్యవంతమైన సమాజానికి పౌష్టికాహారమే పునాది అని,తల్లీబిడ్డల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక నిఘా ఉంచి అంగన్‌వాడీల ద్వారా నాణ్యమైన పోషకాలను అందిస్తోందని జూలపల్లి సర్పంచ్ పాఠకుల అనూష అన్నారు.మండల కేంద్రంలోని మందోటలో గల అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గర్భిణులు,బాలింతలు,చిన్నారులకు బలవర్ధకమైన బాలమృతం,కోడిగుడ్లను ఆమె స్వయంగా పంపిణీ చేశారు.అనంతరం సర్పంచ్ అనూష మాట్లాడుతూ గర్భవతులు,బాలింతలు,పిల్లల ఎదుగుదలకు అవసరమైన పోషకాలను అందించడం ప్రభుత్వం బాధ్యతగా భావిస్తోందని,అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న ఈ బలవర్ధక ఆహారాన్ని లబ్ధిదారులు క్రమం తప్పకుండా తీసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.పౌష్టికాహార లోపం లేని సమాజ నిర్మాణం మనందరి లక్ష్య మని పిలుపునిచ్చారు.పిల్లల శారీరక,మానసిక వికాసానికి అంగన్‌వాడీ కేంద్రాల్లో అందే పౌష్టికాహారం అత్యంత కీలకమని,దీనిపై నిర్లక్ష్యం వహించవద్దని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు మేర శ్రీనివాన్,అంగన్‌వాడీ టీచర్ బుదారపు ఉమారాణి,ఆయా విభాగాల సిబ్బంది,తల్లులు,గర్భిణీ స్త్రీలు,చిన్నారులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పాఠశాల

**- నూతన భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్**



పెద్దపల్లి,జూలై 04:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా హనుమంతునిపేటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం అత్యంత ప్రమాదకరంగా శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని చదువుకోవాల్సిన దుస్థితి నెలకొందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ అన్నారు.ఈ నేపథ్యంలో శనివారం పాఠశాలను సందర్శించిన జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ వర్షాకాలంలో భవనం ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని,తరగతి గదుల్లో పాములు,తేళ్లు వంటి విషకీటకాలు సంచరిస్తున్నాయని,సరైన భవనం లేక విద్యార్థులు చెట్ల కింద కూర్చొని చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాల నూతన భవన నిర్మాణానికి ఇప్పటికే నిధులు మంజూరైనప్పటికీ,విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పనులు ముందుకు సాగడం లేదని,డీఈఓ,ఎంఈఓలు క్షేత్రస్థాయిని పర్యవేక్షించడంలో విఫలమయ్యారని ఆయన తీవ్రంగా విమర్శించారు.బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వం వెంటనే స్పందించి నూతన భవనాన్ని నిర్మించి విద్యార్థులకు సురక్షితమైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గోపాల్ వర్మ,ప్రమోద్ కుమార్,నరేష్,సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి దొంగల బీభత్సం

**- రాత్రి మూడు చోట్ల చోరీలు**



పెద్దపల్లి,జులై 04:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి దొంగలు వరుసగా మూడు చోట్ల చోరీలకు పాల్పడి స్థానికంగా కలకలం సృష్టించారు.ఇందులో భాగంగా కట్టమైసమ్మ ఆలయంలోకి చొరబడి హుండీని పగలగొట్టి సుమారు 20 నుండి 30 వేల రూపాయల వరకు నగదును ఎత్తుకెళ్లారు,అయితే అమ్మవారి వెండి ఆభరణాలు సురక్షితంగా ఉండటం ఊరటనిచ్చే అంశం,ఆ తర్వాత అదే సమీపంలో ఉన్న ఒక కిరాణా షాపు మరియు మినీ ట్యాంక్ బండ్‌పై ఉన్న ఒక కంటైనర్ తాళాలను పగలగొట్టి వాటిలోని నగదును కూడా దొంగలు అపహరించారు. ఒకే రాత్రి మూడు చోట్ల చోరీలు జరగడంతో స్థానిక ప్రజలు మరియు వ్యాపారులు భయాందోళనకు గురవుతున్నారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించడమే కాకుండా,సీసీటివి ఫుటేజీలను పరిశీలిస్తూ నిందితులను పట్టుకునేందుకు దర్యాప్తు వేగవంతం చేశారు.

## బహిరంగ మద్యపానం డీజే సౌండ్స్‌పై నిషేధాజ్ఞల పొడిగింపు

**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా**

పెద్దపల్లి,జూలై 04:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా కీలక ఉత్తర్వులు జారీ చేశారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం,అధిక శబ్దంతో కూడిన డీజే సౌండ్స్ వినియోగంపై ఉన్న నిషేధాన్ని 326 జూలై 1 నుండి ఆగస్టు 1 వరకు పొడిగిస్తూ ఆయన నిర్ణయం తీసుకున్నారు.అనుమతి లేకుండా డ్రోన్లను ఎగురవేయడం,ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు,సభలు నిర్వహించడంపై కూడా నిషేధం కొనసాగుతుందని,నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఏవైనా కార్యక్రమాల కోసం మైక్ సెట్లు లేదా ఇతర అనుమతులు అవసరమైతే సంబంధిత ఏసీపీ కార్యాలయాల నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని,బంద్‌ల పేరుతో వ్యాపార సంస్థలను బెదిరించినా చట్టపరమైన చర్యలు తప్పవని కమిషనర్ స్పష్టం చేస్తూ, ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.



ప్రజా కలం

ఆదివారం, జూలై 5, 2026

# పార్లమెంట్ లో వ్యూహాత్మకంగా కార్యాచరణ

2029 లోక్‌సభ ఎన్నికలకు ముందే డీలిమిటేషన్ బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లుల ఆమోదింప జేసుకోవాలన్న కృతనిశ్చయంతో ఉంది కేంద్రం. రెండింటికి పార్లమెంట్‌లో ఆమోదం పొందేలా ప్రభుత్వం వ్యూహాత్మకంగా కార్యాచరణను సిద్ధం చేస్తోంది. వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును పునఃప్రవేశపెట్టేందుకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సన్నాహాలు చేస్తోంది. మహిళా కోటా విషయానికొస్తే.. 2023లో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టం ప్రకారం.. పునర్విభజన తర్వాతే 33 శాతం కోటా అమల్లోకి రావాలి. ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాల్లో కూడా వన్-థర్డ్ కోటాను మహిళలకు కేటాయించనున్నారు. దీంతో అదే దామాషాలో ఆయా వర్గాల మహిళలకూ లబ్ధి చేకూరుతున్నట్టే. 2023లో ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ల బిల్లుతో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు లభిస్తాయి. నియోజకవర్గాల పునర్విభజన కాకపోవడంతో ఈ చట్టం అమల్లోకి రాలేదు. నియోజకవర్గాల పునర్విభజనకు ముందుగానే ఈ చట్టాన్ని అమలు చేయాలంటే మరో రాజ్యాంగ సవరణ తప్పనిసరి. చట్టం ఏర్పడిన తర్వాత వచ్చే మొదటి జనాభా లెక్కల సేకరణ అనంతరం చేపట్టే నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే మహిళలకు రిజర్వేషన్‌ను అమలుచేయాలని చట్టం నిర్దేశిస్తోంది. నియోజకవర్గాల పునర్విభజనకు అతీతంగా ఇది అమలు చేయాలంటే ఈ చట్టంలోని సెక్షన్ 5ని ప్రభుత్వం సవరించాల్సి ఉంటుంది. ఇది పార్లమెంట్ ఉభయ సభల్లో హాజరైన సభ్యుల్లో మూడింట రెండు వంతుల మంది ఆమోదంతోనే చట్ట సవరణ చేయాల్సి ఉంటుందని? రాజ్యాంగంలోని 368(2) అధికరణ నిర్దేశిస్తోంది. నియోజకవర్గాల పునర్విభజన జరగాలంటే పలు రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంటుంది. అలా రాజ్యాంగ సవరణ కోసం ప్రవేశపెట్టే బిల్లులకు ఉభయ సభల్లో ప్రత్యేక మెజారిటీ అవసరం. సభలో సభ్యుల హాజరు సగానికిపైగా ఉండాలి. హాజరైన వారిలో మూడింట రెండు వంతుల మంది ఆ బిల్లుకు మద్దతు తెలుపాలి. అప్పుడే ఆ బిల్లు ఆమోదం పొందుతుంది. లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న 540 మంది ఎంపీలు సభకు హాజరైతే.. వారిలో 360 మంది తప్పనిసరిగా బిల్లుకు మద్దతు తెలపాలి. లోక్‌సభలో ఆమోదం పొందిన బిల్లు రాజ్యసభ ముందుకు వస్తుంది. రాజ్యసభలో ప్రస్తుతం ఉన్న 244 మంది సభ్యులు సభకు హాజరైతే.. 163 మంది బిల్లుకు మద్దతు తెలపాలి. అప్పుడే ఆ బిల్లు రాష్ట్రపతి ఆమోదం అనంతరం చట్టంగా మారుతుంది. కానీ అధికార ఎన్డీయే కూటమికి ఉభయ సభల్లో ఇప్పుడు అంత బలం లేదు. అందుకే ఆ బలం కూడగట్టానికి రకరకాల రాజకీయ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఏప్రిల్‌లో మహిళా రిజర్వేషన్ ప్యాకేజీలో భాగంగా వచ్చిన డీలిమిటేషన్‌కు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో 54 ఓట్ల తేడాతో ఆమోదం పొందలేదు. అయితే తాజా రాజకీయ పరిణామాల తరుణంలో అదే బిల్లు మళ్లీ ప్రవేశపెడితే ఆమోదం పొందే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రస్తుతం లోక్‌సభలో బలాబలాలు చూస్తే.. మొత్తం సభ్యుల సంఖ్య 543గా ఉంది. మూడు సీట్లు ఖాళీగా ఉన్నాయి. అంటే ప్రస్తుత సభ్యుల సంఖ్య 540 మాత్రమే. మూడింట రెండొంతుల మెజార్టీ అంటే 360 మంది మద్దతు కావాలి. ఎన్డీఏకు ప్రస్తుతం 318 మంది సభ్యులున్నారు. ప్రతిపక్షానికి 184 మంది సభ్యుల బలం ఉంది. ఇతరులు 38 మంది ఉన్నారు. బడ్జెట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్, రాజ్యాంగ సవరణ బిల్లుల ఓటింగ్ సమయంలో 528 మంది సభ్యులు హాజరయ్యారు. అప్పుడు బిల్లు ఆమోదానికి 352 ఓట్లు అవసరమయ్యాయి. ఎన్డీయే కు అనుకూలంగా 298 ఓట్లు మాత్రమే రావడంతో 54 ఓట్ల తేడాతో బిల్లు ఆగిపోయింది. కానీ అప్పటికి, ఇప్పటికి పరిస్థితులు మారిపోయాయి. ప్రస్తుతం టీఎంసీ రెబల్ ఎంపీలు 20 మంది, ఉద్ధవ్ థాక్రే శివసేన ఎంపీలు ఆరుగురు కలిపి ఎన్డీఏ ఖాతాలోకి 26 ఓట్లు అదనంగా వస్తాయని అంచనా. అప్పుడు లోక్‌సభలో ఎన్డీఏ బలం 318 నుంచి 344కు పెరుగుతుంది. స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే కాంగ్రెస్‌తో విభేదాల తరుణంలో ఇండి కూటమికి దూరమైంది. ఇప్పటికే బీజేపీ డీఎంకేను ఎన్డీఏలోకి ఆహ్వానించిందనే ప్రచారం జరుగుతోంది. డీఎంకే ఎన్డీఏలో చేరకపోయినా.. లోక్‌సభలో ఎన్డీఏకు జై కొడితే.. ఆ పార్టీకి చెందిన 22 మంది ఎంపీల బలం కూడా జత కలుస్తుంది. అప్పుడు ఎన్డీఏ బలం ఏకంగా 344 నుంచి 366కు పెరుగుతుంది. ఇప్పటికే ఈ మేరకు స్టాలిన్ నుంచి హామీ ఉందని కూడా బీజేపీ వ్యూహాత్మకంగా ప్రచారం చేసుకుంటోంది. సరే ఇక్కడివరకు లోక్‌సభలో పరిస్థితి ఓకే. కానీ కీలకమైన రాజ్యసభ సంగతేంటి అనే ప్రశ్న వస్తుంది. రాజ్యసభలో రెండొంతుల మెజారిటీకి 164 మంది సభ్యుల మద్దతు అవసరం. ప్రస్తుతం ఎన్డీఏ దగ్గర 150 మంది సభ్యులు ఉన్నారు. ఇక్కడ కూడా డీఎంకేకు చెందిన 8 మంది సభ్యుల మద్దతు లభిస్తే సంఖ్య 158కు చేరుతుంది. అప్పుడు మరో ఆరుగురు సభ్యుల మద్దతు అవసరం అవుతుంది. అయితే వచ్చే సెషన్‌లో మహిళా, డీలిమిటేషన్ బిల్లులు వచ్చే సమయానికి.. ఏదో రకంగా ఈ బలం సమకూర్చుకోవచ్చనేది బీజేపీ ఆలోచనగా ఉంది. పైగా ఒక్కసారి బిల్లులు లోక్‌సభ ఆమోదం పొందితే.. రాజ్యసభలో అనుకోని విధంగా మద్దతు లభిస్తుందనే లెక్కలు కూడా లేకపోలేదు. ఇప్పటికే టీఎంసీ, శివసేన యూబీటీ నుంచి ఎంపీల్ని ఆకర్షించి మద్దతు కూడగట్టడంలో సఫలమైన బీజేపీ..ఇప్పుడు శరద్ పవార్ ఎన్సీపీ, నవీన్ పట్నాయక్ బిజూ జనతాదళ్, పంజాబ్‌లో ఆప్ మీద కూడా కన్నేసినట్టు చెబుతున్నారు. త్వరలో ఈ ఆపరేషన్లు కూడా కొలిక్కి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. కొన్ని చిన్న పార్టీలతో చర్చలు పూర్తయ్యాయని, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు మొదలయ్యాక విపక్షానికి మరిన్ని షాకులిచ్చే ఉద్దేశంతో బీజేపీ ఉందనే చర్చ జరుగుతోంది. ఏదే?నా ప్రస్తుతం హస్తిన వేదికగా రాజకీయ వ్యూహాలు జోరుగా సాగుతున్నాయి. నయానో భయానో ఎంపీల బలం పెంచుకోవటానికి బీజేపీ అన్ని ప్రయత్నాలు చేస్తోంది. కుదిరితే రాష్ట్ర స్థాయి నేతలు, పార్టీ సీఎంలు, అవసరమైతే అగ్రనేతలే నేరుగా రంగంలోకి దిగి పని పూర్తిచేయాలనే కార్యాచరణ సిద్ధమైంది. అన్నింటికీ మించి డీలిమిటేషన్ బిల్లును తిప్పికొట్టామనే ఆత్మవిశ్వాసంతో తొణికిసలాడుతున్న ప్రతిపక్ష కూటమిని నైతికంగా చావుదెబ్బ కొట్టాలనేది కాషాయ పార్టీ లక్ష్యంగా ఉంది. అందుకే ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు రాగానే రాజకీయ సమీకరణాలు మార్చే పని మొదలుపెట్టారనే అభిప్రాయాలు వస్తున్నాయి. లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి కేంద్రం మరో ప్రతిపాదనను కూడా పరిశీలిస్తోంది. లోక్ సభ నియోజకవర్గాలను ప్రస్తుతం ఉన్న 543 నుంచి 824కి పెంచాలని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఇప్పటికే సూచన చేసింది. . అంటే ప్రతీ రాష్ట్రంలో ఉన్న సీట్లలో మరో యాభై శాతం పెంచే బదులుగా? మరో కొత్త ఫార్ములాతో ఈ మండలి ప్రతిపాదనలు ఉండడం ఆసక్తిని పెంచుతోంది. మూడో వంతు పార్లమెంట్ సీట్లను మాత్రమే పెంచాలని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి సిఫార్సు చేసినట్లుగా తెలుస్తోంది. అంటే 170 పార్లమెంట్ నియోజకవర్గాలలోనే పునర్ విభజన ఉండనుంది. 59 పార్లమెంట్ నియోజకవర్గాలను రెండుగా విభజించాలని? మరో 111 సీట్లను మూడుగా చేయాలని మండలి సూచించినట్లు ప్రచారం జరుగుతోంది. మరి ఇప్పుడు వర్షాకాల సమావేశాల్లో పార్లమెంట్ ముందుకొచ్చే బిల్లు ఇలాగే ఉంటుందా.. మరేదైనా మార్పు చేస్తారా అనేది చూడాల్సి ఉంది. మోడీ ప్రధాని అయ్యాక పార్లమెంట్‌లో ఏ బిల్లు ఆమోదం విషయంలోనూ ఎన్డీఏ సర్కారు ఇబ్బంది పడలేదు. అందుకే రెండు నెలల క్రితం మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులు వచ్చినప్పుడు కూడా సర్కారు పకడ్బందీ ప్లాన్‌తోనే వచ్చుంటుందనే చర్చ జరిగింది. కానీ అధికార పక్షానికి షాకిస్తూ ఒక్కతాటిపైకి వచ్చిన విపక్షం.. ఆ రెండు బిల్లుల్ని తిప్పికొట్టింది. దీంతో ఎక్కడైనా అతివిశ్వాసానికి పోయామా అని ఎన్డీఏలో అంతర్గత చర్చ జరిగింది. ఆ సందర్భంగా పార్లమెంట్‌లో అనుసరించిన వ్యూహం.. విపక్షాల్ని ఎందుకు ఒప్పించలేకపోయామనే ప్రశ్నలకు సమాధానాలపై సమీక్ష జరిగింది. అప్పుడు జరిగిన పొరపాట్లు మరోసారి జరగకుండా.. అన్ని జాగ్రత్తలు తీసుకుని.. ఇంకా చెప్పాలంటే ప్లాన్ బీ కూడా రెడీగా పెట్టుకుని మరీ ఈసారి కేంద్రం రంగంలోకి దిగుతోందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఇక్కడ డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లుల మద్దతే అసలు ఉద్దేశం కాదు. ప్రధానంగా 2/3 వ వంతు మెజార్టీ కూడగట్టడమే అసలు లక్ష్యం. అప్పుడే ఈ బిల్లులతో పాటు భవిష్యత్తులో యూనిఫామ్ సివిల్ కోడ్ అయినా.. వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లులైనా సాఫీగా ఆమోదం పొందుతాయనేది బీజేపీ దూరాలోచనగా ఉంది.

# విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి



## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,జూలై 04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాలో ఈ విద్యా సంవత్సరంలో కూడా విద్యా ప్రమాణాల పెంపునకు పటిష్టమైన కార్యాచరణను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శనివారం నిర్వహించిన ప్రాథమిక ఉపాధ్యాయుల డీఆర్‌పీ బృందం సమీక్ష సమావేశంలో,గత సంవత్సరం మాదిరిగానే ఈ విద్యా సంవత్సరంలో కూడా ప్రాథమిక స్థాయి విద్యార్థుల తరగతి వారీ అభ్యాస సామర్థ్యాలను పెంపొందించేందుకు రూపొందించిన వార్షిక విద్యా ప్రణాళిక అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ

ప్రతి నెల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని,పాఠశాల స్థాయి సమీక్షలను క్రమం తప్పకుండా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం సమర్థవంతంగా అమలయ్యేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో విద్యార్థుల నమోదు అధికంగా ఉన్న ఐదు ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసి,వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను ప్రతి నెల సమీక్షిస్తూ, అవసరమైన మెరుగుదల చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎంపిక చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహించి,విద్యా ప్రమాణాల పెంపు, సమర్థవంతమైన బోధన,అభ్యాస ఫలితాల మెరుగుదలపై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా రూపొందించిన వార్షిక విద్యా ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి,ప్రతి విద్యార్థి అభ్యాస సామర్థ్యాలను మెరుగుపరిచే దిశగా అన్ని స్థాయిల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి శారద,జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ షేక్,అలోకిట్ పర్యవేక్షకులు,ప్రాథమిక స్థాయి డీఆర్‌పీ బృందం పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు

## - మెట్‌పల్లిలో ఘనంగా కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం..
## - మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కార్యకర్తల ఆకాంక్ష










మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, జూలై 4 (ప్రజాకలం) : తెలంగాణ రాష్ట్ర వేలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు శనివారం మెట్‌పల్లి పట్టణంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. తదుపరి మెట్‌పల్లి పట్టణంలోని వై కన్వెన్షన్ హాల్‌కు చేరుకున్న జువ్వాడి నర్సింగరావు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలతో కలిసి మరోసారి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ, తన జన్మదిన వేడుకలను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు పలువురు నాయకులు, కార్యకర్తలు సూచించినప్పటికీ, వారి అభిప్రాయం మేరకు నియోజకవర్గంలోనే నిర్వహించుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తున్నామని అన్నారు. కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, జువ్వాడి నర్సింగరావు కోరుట్ల నియోజకవర్గానికి అధిక మొత్తంలో నిధులు తీసుకువచ్చి గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతూ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలులో కూడా నియోజకవర్గం ముందంజలో ఉందని తెలిపారు. జువ్వాడి నర్సింగరావు ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలకు విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావుతో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగను అరెస్టు చేసిన ధర్మపురి పోలీసులు



## - కేసులో వెండి ఆభరణాల స్వాధీనం

ధర్మపురి, జులై 04 : (ప్రజా కలం ప్రతినిధి )జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో 2024 నవంబర్ నెలలో ఏలేటి లక్ష్మణ్ అనే వ్యక్తి నివాసం లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బంగారు, వెండి ఆభరణాల ను అపహరించారు. ఈ ఘటనపై బాధితుడు ధర్మపురి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు లో భాగంగా సంఘటనా స్థలం లో లభించిన ఆధారాలు సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక సమాచారం, పలువురు వ్యక్తులను విచారించడం ద్వారా నిందితులు స్థాని కంగా బిర్యానీ పాయింట్ లో పనిచేసి అనంతరం తమ స్వరాష్ట్రమైన ఒడిశాకు వెళ్లి నట్లు పోలీసులుగుర్తించారు అనంతరం వారి కదలికలను సాంకేతిక ఆధారాల ద్వారా గుర్తించి ప్రత్యేక దర్యాప్తు కొనసాగించారు. జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపీఎస్ మేరకు డీఎస్పీ పురుషోత్తం రెడ్డి పర్యవేక్షణ లో ధర్మపురి సీఐ ఎలపాటి రామ్ నర్సింహారెడ్డి సూచనల తో ధర్మపురి ఎస్సై జి మహేష్ ఆధ్వర్యం లో ప్రత్యేక పోలీసు బృందం ఒడిశా రాష్ట్రానికి వెళ్లి గాలింపు చర్యలు చేపట్టింది. ఈ క్రమం లో రెహ్మాన్ బాక్స్ (30) అనే నిందితుడిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి కేసుకు సంబంధించిన వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ట్రాన్సిట్ రిమాండ్ పై నింది తుడిని ధర్మపురికి తీసుకు వచ్చి గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరిచారు ఈ కేసులో పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం దర్యాప్తు కొనసాగుతోంది. అతడిని కూడా త్వరలోనే అరెస్టు చేసి మిగిలిన చోరీ సొత్తును స్వాధీనం చేసుకునేందుకు చర్యలు ముమ్మరం చేశారు. ఈ కేసును ఛేదించి అంత ర్రాష్ట్ర నిందితుడిని అరెస్టు చేయడం లో చాకచక్యంగా వ్యవహరించిన ధర్మపురి సీఐ ఎలపాటి రామ్ నర్సింహారెడ్డి, ఎస్సై జి. మహేష్, ఎస్సై-2 రవీందర్, పీసీ కిరణ్, పీసీ రణధీర్‌లను జగిత్యాల జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అశోక్ కుమార్ ఐపీఎస్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి అభి నందించి ఇదే స్ఫూర్తి తో ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించాల ని సూచించారు.

# గురుకులాల్లో అతిథి ఉపాధ్యాయుల నియామకం

## - జూలై 8న ఇంటర్వ్యూలు




పెద్దపల్లి,జూలై 04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధించడానికి అతిథి ఉపాధ్యాయుల నియామకానికి ఇంటర్వ్యూలు,డెమో నిర్వహించనున్నట్లు మహాత్మా జ్యోతిబా పూలే ఎడ్యుకేషనల్ సొసైటీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ అంజలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నియామకాల ద్వారా పిజిటి,టిజిటి,ఇంగ్లీష్ బయో సైన్స్, మ్యాథమెటిక్స్,ఫిజిక్స్,సోషల్,జువాలజీ, కామర్స్,కెమిస్ట్రీ,సివిక్స్, బోటనీ,ఎకనామిక్స్,బిఎస్సి నర్సింగ్,సబ్జెక్టులకు బోధించడానికి అర్హులైన మహిళ అభ్యర్థులు పీజీ,బీఎడ్ పూర్తి చేసి ఉండాలని,మహిళ అభ్యర్థులు మాత్రమే అర్హులని,ఆసక్తి గల అభ్యర్థులు జూలై 08న ఉదయం 10 గంటలకు తిమ్మాపూర్ మండలంలోని ఎల్.ఎమ్.డి కాలనీలోని జ్యోతిబా పూలే బాలికల పాఠశాలకు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

## - ఈ నెల 8న జాబ్ మేళా ..67 ఉద్యోగాల భర్తీ
## - జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్



పెద్దపల్లి,జూలై 04:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 8న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో ఖాళీగా ఉన్న మొత్తం 67 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఈ మేళాను ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో సేల్స్ ఎగ్జిక్యూటివ్ (60),ఫీల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (4),హెచ్‌ఆర్ (2) మరియు ఆఫీస్ బాయ్ (1) పోస్టులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ ఉద్యోగాలకు ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా,బీఎస్సీ అగ్రికల్చర్,ఎంబీఏ మరియు పదో తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులని,ఎంపికైన వారు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పనిచేయాల్సి ఉంటుందని వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు జూలై 8న ఉదయం 11గంటలకు పెద్దపల్లి,పెద్దకాల్వల వద్ద గల సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం మొదటి అంతస్తులోని రూమ్ నెం. 233లో ఉన్న జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయానికి తమ అప్‌డేటెడ్ బయోడేటా,విద్యార్హత సర్టిఫికెట్లు,ఆధార్ కార్డు జిరాక్స్ మరియు అనుభవ పత్రాలతో సహా హాజరై పేరు నమోదు చేసుకోవాలని,మరిన్ని వివరాలకు 9908674056, 8985336947, 8121262441 నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

# దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన నాయకులు



గొల్లపల్లి మండలం జూలై 04 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి మండలం కేంద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా నాయకులు వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రైతుల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం ప్రాణత్యాగం చేసిన మహానీయుడు దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకం. ఆయన ఆశయాలను స్మరిస్తూ, సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం,మాజీ ఉపసర్పంచ్ మారం రాజశేఖర్, మాజీ సర్పంచ్ కాలువ రాజయ్య ,మాజీ ఎంపీపీ కాంపెల్లి హనుమండ్లు రాపలే మాజీ సర్పంచ్ మారంపెల్లి బాబు ,రాజారత్నం ,యాదవ సంగం ఉపాధ్యక్షులు సందవేణి సతీష్ ,ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్, కాలువ శ్రీనివాస్ ,కాలువ మధు ,మూత్త గణేష్,స్వామి ఎల్పులరాము,సరసాని అనిల్ కాలువ గంగన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జువ్వాడి జన్మదిన వేడుకలు

మల్లాపూర్ జూలై 04 ( ప్రజా కలం ప్రతినిధి)

రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ రావు జన్మదిన వేడుకలను మల్లాపూర్ మండలంలోని 23 గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో కేక్ కట్ చేసి ఒకరికి, ఒకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. నాయకుడి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మామిడి రైతులు అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



గొల్లపల్లి జూలై 04 ప్రజా కలం ప్రతినిధి గొల్లపల్లి మండలం ఇబ్రహీంనగర్ రైతు వేదికలో సోమవారం ఉద్యాన ,పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మామిడి తోట కొమ్మ కత్తిరింపులు,నీటి ,ఎరువుల, చీడపీడల నివారణల కొత్త రకం మందుల వినియోగం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమనికి శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం నుండి రిజిస్టర్ ఏ భగవాన్ మామిడి రైతులకు అవగాహన కల్పిస్తారు. ధర్మపురి నియోజకవర్గంలోని మామిడి రైతులు తప్పకుండా ఈ కార్యక్రమంలో పాల్గొని మామిడి తోటలోమెలకువలను నేర్చుకొని లబ్ది పొందాలనిఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి లత, ఉద్యాన విస్తరణ అధికారి వంశీ కృష్ణ కోరారు.

## లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..



మల్లాపూర్ జూలై 04 ( ప్రజా కలం ప్రతినిధి)

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ మల్లాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలోని ముత్యంపేట, రాఘవపేట, ఒబులాపూర్ తండా, మొగిలిపేట, ధార్మాజ్‌పల్లి, వాల్గొండ, మల్లాపూర్, గొర్రెపల్లి, రేగుంట, సాతారం, చిట్టాపూర్, కుస్తాపూర్ గ్రామాల్లోని లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 36 మంది లబ్ధిదారులకు రూ. 11,52,000 (పదకొండు లక్షల యాభై రెండు వేల రూపాయలు) విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య త్యాగాలు చిరస్మరణీయం

### - ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, జూలై 4 (ప్రజాకలం) : మెట్‌పల్లి కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి సందర్భంగా శనివారం పాత బస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన దొడ్డి కొమరయ్య సేవలను, త్యాగాలను తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరవలేరని అన్నారు. పట్టణ కుల సంఘాల ప్రతినిధులు దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని, అలాగే కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తమ డిమాండ్లను తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. కురుమ సంఘం సమస్యలను ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోట రమేష్, కురుమ సంఘం అధ్యక్షుడు కోరే రమేష్, కోట మహేష్, కోట నరసింహులు, కోట శ్రావణ్, కోట చిన్న నరసింహులు, కోరే మధు, సురేష్, రాజేందర్, భూమేష్, కుమార్, నాని, రమేష్, మనోజ్, వినయ్, జైపాల్, సంతోష్, ధర్మేందర్, ముద్దుల భాస్కర్, కోరే గంగాధర్ తదితర కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వరంగల్ సీపీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు

హనుమకొండ జులై 4 ప్రజా కలం ప్రతినిధి వరంగల్ పోలీస్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్వేత ఐపీఎస్ ను హనుమకొండలోని పోలీస్





కమిషనరేట్ కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,జిల్లా శాఖ రాష్ట్ర పాలక మండలి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కు పూలమొక్కతో పాటు రెడ్ క్రాస్ సొసైటీ యొక్క ఏడు ప్రాథమిక సూత్రాలను ప్రతిబింబించే ప్రత్యేక మెమెంటోను అందజేశారు. అనంతరం,రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు,భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు,సామాజిక సేవా కార్యక్రమాల విస్తరణ,రక్తదాన కార్యక్రమాలు మరియు విపత్తుల సమయంలో చేపట్టే సహాయక చర్యల గురించి సభ్యులు పోలీస్ కమిషనర్ కు వివరించారు. అలాగే హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయాన్ని సందర్శించవలసిందిగా ఆహ్వానించారు. స్పందించి త్వరలో రెడ్ క్రాస్ సొసైటీని సందర్శిస్తానని,రెడ్ క్రాస్ చేపట్టే సేవా కార్యక్రమాలకు, ముఖ్యంగా రక్తదాన కార్యక్రమాలు మరియు సామాజిక సేవా కార్యక్రమాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి,వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి,రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ. వి. శ్రీనివాస్ రావు,జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్,డాక్టర్ మాగంటి శేషుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు

### - ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్



( వరంగల్/ పర్వతగిరి) జులై 04, ప్రజాకలం ప్రతినిధి.

వర్ధన్నపేట నియోజకవర్గంలోని పర్వతగిరి మండల కేంద్రంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు 70వ జన్మదిన వేడుకలను మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఎర్రబెల్లి దయాకర్ రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ. ఆర్. ఎస్ పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, పర్వతగిరి సొసైటీ చైర్మన్ యం. మనోజ్ గౌడ్, స్థానిక మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, సర్పంచులు, తౌటి శ్రీలత దేవేందర్, దారావత్ లక్ష్మి బాలాజీ, ఎలికట్టే కృష్ణవేణి వేణు, డెక్క సునీత కుమారస్వామి, మాజీ సర్పంచులు అమడగని రాజు యాదవ్, కొల్లూరి వెంకటేశ్వర్లు, గొనె సంపత్, బొట్ల కిష్టయ్య, బానోత్ వెంకన్న, కిషోర్, మండల నాయకులు చిన్నమాధవ్ రావు, బొట్ల మధు, పింది వెంకటేశ్వర్లు, మెరుగు వెంకటేశ్వర్లు, జంగిలి బాబు, జీడీ గట్టయ్య, బల్లె వెంకట్రాజు, పేర్వరం రతన్, మేకిరి మల్లికార్జున్, తిరుపతి, రంగు కుమార్ (ఫర్టిలైజర్ ), చిరుత విజయ్, దొమ్మటి రాజు, కాంటెమ్ ఏకాంతం, తుంగ రాజు, మధుకర్ రెడ్డి, భాస్కర్, అర్షం కుమార్, చీదురు రమేష్, దుండి హరీష్, మాడుగుల అఖిల్, మాడుగుల విషు, పటేల్ శ్రీకాంత్, గొనె రాజ్ కుమార్, సోషల్ మీడియా నాయకులు బొట్ల భాస్కర్, దబ్బేట నరేష్, చిన్నపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి దయాకర్ రావు జన్మదిన వేడుకలు

### ఐనవోలులో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న బిఆర్ఎస్ శ్రేణులు

ఐనవోలు, జూలై 4: (ప్రజా కలం ప్రతినిధి)

ఐనవోలు మండల కేంద్రంలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలను శనివారం మండల కన్వీనర్ తంపుల మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి ఎర్రబెల్లి దయాకర్ రావు దీర్ఘాయుష్షుతో, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. వక్తలు మాట్లాడుతూ, ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర రాజకీయాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రజానాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖీజూా వైస్ చైర్మన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కళ్లపెల్లి చందర్ రావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గడ్డం రఘువంశి గౌడ్,



సర్పంచులు ఎస్.కె. ఉస్మాన్ అలీ, కంచర్ల అశోక్ రావు, గుండెటి ఏలియా, మాజీ సర్పంచ్‌లు కావేటి స్వామి, దుప్పెలి స్వామి, అలాగే మాజీ ఉప సర్పంచ్‌హొఅడ్డగూడి సతీష్, పట్టపురం ఎల్లగౌడ్, మరుపట్ల దేవదాస్, మండల యువ నాయకులు మరుపట్ల నరేష్, కట్కూరి రాజు, బరిగల ఏలీయా, గద్దల ప్రభాకర్, కావేటి రాజు, పిడుగు రవీందర్, తాళ్లపెల్లి రాజు, కాటబోయిన చందు, బజ్జెల్ తదితరులు పాల్గొని ఎర్రబెల్లి దయాకర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇళ్లు పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి



నిర్మల్ జూలై 04 ప్రజా కలం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో ప్రభుత్వం మంజూరు చేస్తున్న రూ. 5 లక్షల నిధులతోనే ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని, అదనపు అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందులు తెచ్చుకోవద్దని హౌసింగ్ పీడీ, కుభీర్ మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులకు సూచించారు. శనివారం కుభీర్ మండలంలోని పార్డి (బి), చాత, డోదర్నా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణాల నాణ్యత, పురోగతిపై ఆరా తీసి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పార్డి (బి) గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు షేక్ గఫూర్ ఉద్దీన్ సీనియర్ జర్నలిస్ట్ నివాసాన్ని సందర్శించిన శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వం అందిస్తున్న నిధులతో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇంటి నిర్మాణాన్ని చేపడుతున్నందుకు ఆయనను అభినందించారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను సద్వినియోగం చేసుకుని, అనవసరంగా అధిక ఖర్చులు చేసి అప్పుల పాలుకాకుండా ఇతర లబ్ధిదారులు కూడా ఆదర్శంగా నిలవాలని సూచించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ గృహ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకుని నాణ్యమైన ఇంటిని నిర్మించుకోవాలని, అవసరానికి మించి ఖర్చు చేయవద్దని లబ్ధిదారులకు సూచించారు.

అనంతరం పార్డి (బి) గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) ప్రక్రియను పరిశీలించారు. బీఎల్ఓలను వివరాలు అడిగి తెలుసుకుని, గ్రామంలోని ప్రతి అర్హ ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా, ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.

తదుపరి చాత ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం డోదర్నా ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతున్నదీ, లేదీ స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి విద్యా ప్రమాణాలు, పరిశుభ్రత, నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీనివాస్, స్థానిక సర్పంచులు మడి ప్రవీణ్, రజిత, దేవేందర్, బిక్కులాల్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జరుగుతున్న రహదారులు, అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

### అభివృద్ధి పనుల్లో శాఖల సమన్వయంతో ముందుకు సాగాలి

ఖమ్మం, జూలై 04 ( ప్రజా కలం న్యూస్)

జిల్లాలో వివిధ నియోజకవర్గాల్లో చేపట్టిన రహదారులు, వంతెనలు, భవనాలు తదితర అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.

శనివారం కలెక్టరేట్ మిటింగ్ హాల్ లో ఆర్‌డబీ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, రహదారులు, భవనాల నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి పనులను వేగవంతం చేయాలని సూచించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

సీఆర్ఎఫ్ నిధులతో చేపడుతున్న రహదారి నిర్మాణాల్లో ప్రజల ఆస్తులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పనుల అమలులో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం కేబుల్ బ్రిడ్జి ప్రాంతంలో కొనసాగుతున్న రహదారి పనులు, ముదిగొండ-వల్లభి ఫోర్‌లేన్ రహదారి నిర్మాణ పనులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, నిర్ణీత మెజర్‌మెంట్ ప్రకారం చేపట్టాలని సూచించారు. బోనకల్-ఆలపాడు రహదారి నిర్మాణంలో సంబంధిత తహసీల్దార్‌కు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పంపించి, అనుమతులు వచ్చిన వెంటనే పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

ఈ నెలలో ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించే అవకాశం ఉన్నందున సంబంధిత అన్ని అభివృద్ధి పనులు, ఏర్పాట్లను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసేలా శాఖల మధ్య సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

సమావేశంలో అధికారులు తమ పరిధిలోని పనుల పురోగతిని వివరించగా, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించి అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డబీ ఎస్ఈ యుగంధర్, ఈఈ బషీర్, సీతారామయ్య, డిఈ భగవాన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ రఘు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూలై 4 (ప్రజా కలం) కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, వెలమ కార్పొరేషన్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు జన్మదిన సందర్భంగా నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ రఘు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అజారుద్దీన్, రెండ్ల రాజన్న, నానీ, కోరుట్ల రాజు, సోమిడి ప్రశాంత్, పశుల శివ, నాగరాజు, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి

(వరంగల్ /పర్వతగిరి) జూలై 04, ప్రజాకలం ప్రతినిధి.

స్వాతంత్ర్య సంగ్రామ విప్లవ జ్యోతి, మన్యం వీరుడు, సాయుధ పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా పర్వతగిరి మండల కేంద్రంలో అల్లూరి యూత్ అధ్యక్షుడు నాగుల రాజు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. స్థానిక సర్పంచ్ చీదురు శంకర్, మాడుగుల రాజు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బ్రిటిష్ పాలకుల నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడి గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు భారత జాతికి స్ఫూర్తి ప్రదాత అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమర చరిత్రలో ఆయన చూపిన ధైర్యసాహసాలు, దేశభక్తి, త్యాగనిరతి నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. న్యాయం కోసం పోరాడే సంకల్పం, దేశం పట్ల అంకితభావం ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని సూచించారు. అల్లూరి సీతారామరాజు ఆశయాలను కొనసాగిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తుంగ రాజు, అల్లూరి యూత్ ఉపాధ్యక్షులు మాడుగుల అఖిల్, చీదురు తిరుపతి, గోనె వెంకన్న, ఎడెల్లి ప్రదీప్, చెనమాల నరసయ్య, బోనగిరి దుర్గేష్, పటేల్ శ్రీకాంత్, విష్ణు, రాజు, సాయి, రమేష్, చంద్రయ్య, ప్రశాంత్, యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ములకల ప్రశాంత్ కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ చైర్మన్ గా ఎన్నిక

- బలుసుపాటి నరసయ్య ములుగు జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ గా ఎన్నిక
- నూతనంగా నియమితులైన ప్రశాంత్ కి, బలుసుపాటి నర్సయ్య కు అభినందనలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు
- మంత్రి సీతక్క చేతుల మీదుగా ఆర్డర్ కాఫీ అందజేత



వాజేడు/ జూలై 04( ప్రజాకలం)

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చింతూరు గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ములకల ప్రశాంత్ ను వాజేడు మండల చైర్మన్ గా,బలుసుపాటి నరసయ్య ను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఎస్సీ జనరల్ సెక్రెటరీ, నియమించారు. అనంతరం మంత్రి సీతక్క చేతుల మీదుగా ఆర్డర్ కాపీ అందజేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా నూతన ఎస్సీ సెల్ చైర్మన్ ములకల ప్రశాంత్ మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించిన పార్టీ అధిష్టానానికి జిల్లా నాయకత్వానికి, మండల నాయకులకు, కార్యకర్తలకు, మరియు మాపై ఆశీర్వదించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వాజేడు మండలంలోని మారుమూల ప్రాంతంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయటంలో కీలక పాత్ర వహిస్తున్నందుకు గాను మాకు జిల్లా, మండల స్థాయిలలో గుర్తింపు ఇచ్చి చైర్మన్, జనరల్ సెక్రెటరీ గా నియమించారు. ప్రజల విశ్వాసాన్ని సంపాదించి, ప్రజల ఆశీస్సులతో ఎస్సీ సామాజిక వర్గం అభివృద్ధికి విశేష కృషి చేస్తామని ప్రజాసేవ చేస్తూ మానవ దృక్పథంతో, నీతి నిజాయితీతో కాంగ్రెస్ పార్టీ పట్ల అంకిత భావంతో పనిచేస్తామని అన్నారు.

## జమాల్‌పురం గ్రామంలో భూముల రీ-సర్వే, ఎస్ఐఆర్‌పై గ్రామసభ అవగాహన సదస్సు

( వరంగల్/ పర్వతగిరి) జులై 04, ప్రజాకలం ప్రతినిధి. పర్వతగిరి మండలంలోని జమాల్‌పురం గ్రామంలో భూముల రీ-సర్వే, ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించేందుకు శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్ హాజరై రీ-సర్వే ప్రక్రియ, భూ హద్దుల నిర్ధారణ, గ్రామ బౌండరీ ఫిక్సేషన్, గ్రామకంఠం, ప్రభుత్వ భూములు, వ్యవసాయ భూముల సమగ్ర



సర్వే నిర్వహణ విధానంపై వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ టి. వెంకటస్వామి, టెక్నికల్ సిబ్బంది, అడిషనల్ గిర్దావర్, మండల సర్వేయర్, జీపీఓ సోమారం, బీఎల్‌వోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ టి. వెంకటస్వామి మాట్లాడుతూ, 2026 జూలై 6 (సోమవారం) నుంచి జమాల్‌పురం గ్రామంలో భూముల రీ-సర్వే కార్యక్రమం అధికారికంగా ప్రారంభమవుతుందని తెలిపారు. రీ-సర్వేలో భాగంగా గ్రామ బౌండరీ ఫిక్సేషన్, గ్రామకంఠం, ప్రభుత్వ భూములు, వ్యవసాయ భూముల సమగ్ర సర్వే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భూ యజమానులందరూ సర్వే నిర్వహించే సమయంలో తమ భూముల వద్ద అందుబాటులో ఉండి, తాము సాగు చేస్తున్న భూముల హద్దులను సంబంధిత సర్వేయర్లకు చూపించి, అవసరమైన సహకారం అందించాలని ఆయన కోరారు. ప్రజల సహకారంతో రీ-సర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా, ఖచ్చితత్వంతో, నిర్ణీత గడువులో పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

## పండరి పూర్ పాద యాత్ర కు వెళ్లే భక్తుల కు సన్మానించిన ఎమ్మెల్యే



నిర్మల్ జూలై 04 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) భైంసా నుండి పండరిపూర్ పాద యాత్రకు వెళ్లే భక్తులకు శనివారం భైంసా లోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ లో ఘనంగా స్వాగతం పలికారు. భక్తులకు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సన్మానించి శాలువా తో సత్కరించి పాదయాత్ర ప్రారంభించారు. మహారాష్ట్ర సంప్రదాయం ప్రకారం అనవాయితీ గా నియమ నిష్టల తో వెళ్లడం తో భక్తి తో పాటు ఐక్యత భావం పెంపొందుతుందన్నారు..ఆషాడ ఏకాదశి సందర్భంగా ఈ యాత్ర లో లక్షలాది భక్తులు పాల్గొనడం దేశం లోనే ప్రత్యేకమన్నారు. దిండి పాదయాత్ర భక్తి, క్రమ శిక్షణ, సేవా, సామరస్యత ఆచరించే ఆధ్యాత్మిక సంప్రదాయం అన్నారు.. కార్యక్రమం లో పలువురు నాయకులు,పాల్గొన్నారు.

## రైతులకు 100% రాయితీ పత్తి విత్తనాలు పంపిణీ




పాలేరు జూలై 04 (ప్రజా కలం న్యూస్ )

కూసుమంచి మండలం పరిధిలోనే శనివారం జీళ్ళచెరువు గ్రామంలో మండల వ్యవసాధికారి రామడుగు వాణి, రైతులకు కిసాన్ కపాస్ పథకం ద్వారా పత్తి విత్తనాలను 100% రాయితీతో రైతులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

ప్రభుత్వం 2026–27 నుండి 2030–31 వరకు మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ (కిసాన్ కపాస్)" కార్యక్రమాన్ని ప్రారంభించిందనీ ,దీని ప్రధాన లక్ష్యం పత్తి దిగుబడి, నాణ్యత మరియు రైతుల ఆదాయాన్ని పెంపొందించడమని తెలిపారు. కాపాస్ కాంతి అధిక పత్తి ఉత్పాదకత పథకం , జాతీయ ఆహార భద్రత పథకం (2026–27) ద్వారా అధిక సాంద్రత సాగు విధానం మరియు దగ్గర సాలు పద్ధతి సాగు పద్ధతుల ద్వారా పత్తి ఉత్పాదకతను పెంచాలనే లక్ష్యంతో రైతులకు పత్తి విత్తనాలను పంపిణీ చేశారు.అధిక సాంద్రత పత్తి పద్ధతిలో ఎకరాకు ఆరు ప్యాకెట్లు, దగ్గర సాలు పత్తి పద్ధతిలో ఎకరాకు నాలుగు ప్యాకెట్లు, సమగ్ర పంట యాజమాన్యం పద్ధతిలో ఎకరాకు రెండు ప్యాకెట్లు ఇవ్వబడతాయని, అధిక సాంద్రత పత్తిలో ఒక ఎకరాకు సుమారు 90 ఐ 15 సెం.మీ. దూరంలో నాటితే సుమారు 23,700 మొక్కలు, అదే దగ్గర సాలు పద్ధతిలో 90 ఐ 30 సెం.మీ. దూరంలో నాటితే సుమారు 11,850 మొక్కలు, సాధారణ పద్ధతిలో 90 ఐ 60 సెం.మీ. దూరంలో నాటితే సుమారు 5,925 మొక్కలు ఉంటాయనీ,

ఈ పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని, తక్కువ సమయంలో అనగా 5 నెలలకాలంలో పంట పూర్తి అవుతుందని, ఈ విధానంలో 80% పత్తి ఒకేసారి వస్తుందని తెలిపారు. ప్రస్తుత వాతావరణం పరిస్థితులలో ఈ విధానం మేలని తెలిపారు. కావున ఆసక్తి గల రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్‌లతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించగలరని, ఒక రైతుకు గరిష్టంగా 2.5 ఎకరాల వరకు మాత్రమే ఉచితంగా పత్తి విత్తనాలు అందజేయబడతాయని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రవీందర్, తదితరులు రైతులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

### 900 కోట్లు బకాయి మాదిగ నేత డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ వెంటనే విడుదల ధర్నా డిమాండ్

ఖమ్మం జులై 04( ప్రజా కలం న్యూస్ ) ఖమ్మం నగరంలోని కూర్చుంటే శనివారం బీఆర్ఎస్ పార్టీ పట్టభద్రులఎమ్మెల్సీ అభ్యర్థి ఎనుగుల రాకేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ఫీజు రియాంబర్స్ మెంట్ బకాయిలపై



గళమెత్తిన డాక్టర్ కొరిపల్లి ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల పిల్లల చదువులకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రి తక్షణమే ప్రైవేట్ కాలేజీలలో స్కూళ్లలో ఆగిపోయినటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఈరోజు ఖమ్మం నగరంలో రాకేష్ రెడ్డి ఎమ్మెల్సీగా కాంటాక్ట్ చేసిన ఏర్పాటు చేసినటువంటి రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని 900 కోట్ల రూపాయల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసిన తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ దళితరత్న కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టినట్టుగా ఉచిత విద్యను అందిస్తామని వాగ్దానాలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ విషయంలో బడుగు బలహీన వర్గాల పిల్లల చదువులు ఆగిపోకుండా తక్షణమే చర్యలు చేపట్టి ఆగిపోయిన బకాయిలను విడుదల చేయాలని మధ్య తరగతి పిల్లలకు పై చదువులో నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండపల్లి మధు మాదిగ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి శ్రీను ఖమ్మం నియోజకవర్గ ఇన్చార్జ్ వెంకట్ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి నాగేశ్వరరావు మధిర నియోజకవర్గ ఇన్చార్జి రవికుమార్ వైరా నియోజకవర్గ ఇన్చార్జి రాజేష్ మరియు వివిధ విద్యార్థి సంఘాలు నాయకులు ప్రజా సంఘాలు కుల సంఘాల, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి, ఆయిల్ పామ్ పంటల సాగును ప్రోత్సహించాలి

### – కాలానుగుణ వ్యాధులు వ్యాపించకుండా తగు చర్యలు తీసుకోవాలి

### – రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు




నిర్మల్ జూలై 04 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

పంట మార్పిడి విధానాలు, ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం పెంచేలా రైతులను అధికారులు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. సీఎస్ సంజయ్ జాజు శనివారం హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు అధికారులతో వ్యవసాయ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో 2026 – 27 సంవత్సరానికి 85 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించామన్నారు. దీనికి అనుగుణంగా జిల్లాలలో అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. పంట మార్పిడి విధానాలను అవలంబించాలన్నారు. కూరగాయల సాగు వైపు దృష్టి సారించాలని వివరించారు. సూక్ష్మ సేద్య పద్ధతులు రైతులు పాటించేలా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. యూరియా, డిఎపి, ఇతర కాంప్లెక్స్ ఎరువులన్నీ రైతులకు సరిపడినన్ని అందించాలన్నారు. ఎరువులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు స్వయంగా ఈ అంశంపై పటిష్ట నిఘా ఉంచాలని వివరించారు.

ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను సమీక్షించారు. దేశంలోనే ఫార్మర్ రిజిస్ట్రీలో తెలంగాణ రాష్ట్రం 71.45 శాతం తో మొదటి స్థానంలో ఉందని అన్నారు.

వర్షాకాలం కాలానుగుణ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టరేట్లోని సమావేశం మందిరం నుంచి ఈ వీసీలో కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మండలాల వారిగా లక్ష్యాలను చేరుకునేందుకు ప్రణాళికలను అమలుపరుస్తున్నామని చెప్పారు. రైతుల అవసరాల మేరకు యూరియాను అందిస్తామన్నారు. యూరియా పక్కదారి పట్టకుండా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు.

కాలానుగుణ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. స్వయంగా ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేశామని, వైద్య శాఖ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలను విస్తృతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, డిపివో శ్రీనివాస్, డిఈఓ భోజన్న, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో ఇంటి దొంగతనం కేసును చేదించిన పోలీసులు

### ప్రధాన నిందితుడు అరెస్ట్.. – 14 తులాల బంగారం, ఐఫోన్ స్వాధీనం.. మరో నిందితుడు పరారీలో కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించిన ఏసిపి లక్ష్మీనారాయణ.




(షాద్నగర్ జులై 04 ప్రజా కలం):ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్: పోలీసులు ఇటీవల జరిగిన ఇంటి దొంగతనం కేసును సమర్థవంతంగా ఛేదించి ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి సుమారు 14 తులాల బంగారు ఆభరణాలు, ఒక ఐఫోన్ 17 ఎయిర్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జూన్ 23న యెన్నం వీరేందర్ రెడ్డి షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జూన్ 22 రాత్రి సాయిబాలాజీ టౌన్‌షిప్‌లోని తన ఇంటి ప్రధాన తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు, బెడ్‌రూమ్‌లోని బీరువా తాళాలు పగులగొట్టి 18 తులాల బంగారం, వెండి ఆభరణాలను దొంగిలించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు క్రైమ్ నంబర్ 517/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారంతో ప్రధాన నిందితుడు మొహమ్మద్ సోహెల్ ఖురేషి (26)ను గుర్తించారు. దొంగతనం అనంతరం ఇద్దరు నిందితులు ఆభరణాలను పంచుకున్నట్లు విచారణలో తేలింది. తన వాటాగా వచ్చిన రెండు బంగారు ఉంగరాలను విక్రయించి సుమారు రూ.1 లక్ష పొందిన నిందితుడు, ఆ డబ్బులో కొంత వ్యక్తిగత ఖర్చులకు వినియోగించి, మిగిలిన రూ.76 వేలతో హైదరాబాద్ కోటి జగదీష్ మార్కెట్‌లో ఐఫోన్ 17 ఎయిర్ మొబైల్ ఫోన్ కొనుగోలు చేసినట్లు అంగీకరించాడు.

మిగిలిన బంగారు ఆభరణాలను తన ఇంట్లో దాచిపెట్టినట్లు వెల్లడించాడు. జూలై 4న బంగారు ఆభరణాలను విక్రయించేందుకు బయలుదేరిన సమయంలో షాద్‌నగర్ క్రైమ్ టీం, సీసీఎస్ ఫ్యూచర్ సిటీ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరాన్ని ఒప్పుకోవడంతో చట్టపరమైన పంచనామా నిర్వహించి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. నిందితుడి వద్ద నుంచి 3 తులాల బంగారు గొలుసు, మూడు బంగారు నెక్లెస్‌లు (మొత్తం 8.5 తులాలు), ఐదు జతల బంగారు చెవిపోగులు (2.5 తులాలు), అలాగే ఒక ఐఫోన్ 17 ఎయిర్ మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన ఎస్‌ఐలు ఆర్. శ్రీకాంత్ నాయక్, శివరెడ్డి, షాద్‌నగర్ క్రైమ్ టీం హెడ్ కానిస్టేబుల్ రవీంద్ర నాయక్, కానిస్టేబుళ్లు కరుణాకర్, సంతోష్, జాకీర్, మోహన్‌లాల్, రాజు, రఫీతో పాటు సీసీఎస్ ఫ్యూచర్ సిటీ పోలీసు సిబ్బంది ప్రవీణ్, రాజులను షాద్‌నగర్ డీసీపీ శ్రీమతి శిరీష రాఘవేంద్ర అభినందించారు. వారి ప్రతిభను గుర్తించి తగిన రివార్డులు అందజేయనున్నట్లు ఆమె తెలిపారు.

## కలెక్టరేట్ లో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం



నిర్మల్ జూలై 04 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శనివారం ఉదయం దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆనాటి కాలంలో తెలంగాణ ప్రజలను బానిసత్వపు సంకెళ్ళ నుంచి బంధవిముక్తి చేసేందుకు పోరాటాలు చేశారని గుర్తుచేశారు. ఎంతో తెగువతో నిజాం నిరంకుశత్వాన్ని, దొరల ఆగడాలపై వ్యతిరేకంగా పోరాడారని చెప్పారు. ఇలాంటి మహనీయుల జయంతి, వర్ధంతుల కార్యక్రమాలు ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు. దొడ్డి కొమురయ్య ఆశయాలను అందరూ కొనసాగించాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, అసిస్టెంట్ బిసి సంక్షేమ అధికారి సత్యనారాయణ, పలువురు సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి..

### - తపస్ మండల అధ్యక్షుడు సత్యకుమార్..




శంకరంపేట, జూలై 4: ఉపాధ్యాయులు, ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మండల అధ్యక్షుడు సత్యకుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం తపస్ ఆధ్వర్యంలో శంకరంపేట–అ మండల ఎమ్మార్వోకు వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉపాధ్యాయులు, ఉద్యోగులకు రావాల్సిన పీఆర్సీ బకాయిలు, పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.. ఉపాధ్యాయ, ఉద్యోగుల ఇతర పెండింగ్ సమస్యలను కూడా ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తపస్ మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, ఉపాధ్యక్షులు నందయ్య గారి సచిన్ కుమార్, గౌరవాధ్యక్షుడు కాన్షిరాం, కోశాధికారి లక్ష్మణ్, మహిళా కార్యదర్శులు అనురాధ, సంపూర్ణ, ప్రతిభ, కార్యదర్శులు బి. శ్రీనివాస్, ఉదయ్ కుమార్, సాయికుమార్, శ్రీకృష్ణ, జిల్లా కార్యదర్శి జి. రవి తదితరులు పాల్గొన్నారు..

## ప్రజా విప్లవ గాయకుడు కామ్రేడ్ అరుణోదయ

### - నాగన్నకు ఇవే మా జోహార్లు

### - ఆయన జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం



ఖమ్మం జులై 04( ప్రజా కలం న్యూస్ ) ఖమ్మం తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డా కె వి కృష్ణారావు లెనిన్ నగర్ అరుణోదయ.నాగన్న పార్థిక దేహాన్నికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు . ప్రజా సాంస్కృతిక ఉద్యమం పట్ల ఆయనకున్న నిబద్ధత చాలా గొప్పదని ఆయన మరణం బహుజనులకు తీరని లోటని పేద కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొన్న మహనీయుడని ఆయన జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం ఆయన ఆటపాటలతో సమాజాన్ని మేల్కొల్పి పేదవాడి గుండెలో వెలుగై నిలిచారని అన్నారు . ఈ కార్యక్రమంలో పగడాల నరేందర్ , బొబ్బిలి భరత్ చంద్ర , బానోతు భద్రు నాయక్ , అనిల్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .

## ఖమ్మం జిల్లాలో చురుగ్గా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ : జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

### ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి – కొనసాగుతున్న పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ

### సమాంతరంగా డిజిటలైజేషన్ ప్రక్రియ – మునిసిపల్, మండల కేంద్రాల్లో సహాయక కేంద్రాల ఏర్పాటు



ఖమ్మం, జూలై 04( ప్రజా కలం న్యూస్)

ఖమ్మం జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సవరణ కార్యక్రమం అత్యంత పారదర్శకంగా, చురుగ్గా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ఈ ప్రక్రియ ముఖ్య ఉద్దేశ్యమని కలెక్టర్ తెలిపారు. కొత్త ఓటర్లను చేర్చడం, చనిపోయిన వారిని ఓటరు జాబితా నుండి తొలగించడం ఓటర్ల వ్యక్తిగత వివరాల్లో అవసరమైన సవరణలు చేపట్టడం ఈ ప్రక్రియ లో చేస్తారని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ ఇప్పటికే విజయవంతంగా పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. పంపిణీ చేసిన ఫారాలను పూర్తి చేసి, తిరిగి స్వీకరించే ప్రక్రియ ప్రస్తుతం వేగంగా కొనసాగుతోందన్నారు. అర్హులైన వారందరూ తమ వివరాలను సకాలంలో అందించాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో 1460 మంది బూత్ లెవల్ అధికారులు ఓటరు ప్రత్యేక సవరణ కార్యక్రమంలో నిమగ్నమై పనిచేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా 98.82 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి చేసినట్లు, ఇప్పటివరకు 11.85 శాతం ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు తెలిపారు. స్వీకరించిన ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా చేపడుతున్నట్లు కలెక్టర్ అన్నారు. దీనివల్ల ఓటర్ల జాబితా మరింత ఖచ్చితత్వంతో రూపొందుతుందని తెలిపారు. ఓటర్లకు సహకరించడానికి మునిసిపల్, మండల కేంద్రాల్లో సహాయక కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ అన్నారు. సహాయక కేంద్రాల బాధ్యులు ప్రజల సందేహాలు తీర్చడంతోపాటు, ఎన్యుమరేషన్ ఫారాలు నింపడంలో సహకరిస్తారని తెలిపారు.ఓటర్ల ప్రత్యేక సవరణ ప్రక్రియపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని కలెక్టర్ అన్నారు. ఇది పూర్తిగా నిబంధనలకు లోబడి, పారదర్శకంగా జరుగుతున్న ప్రక్రియ అని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటుహక్కు కల్పించడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణతో జిల్లా యంత్రాంగం పనిచేస్తున్నట్లు అన్నారు.ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఓటరు నమోదు, సవరణ ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# జోగిపేట చేనేత ఎన్నికల పోరు బరిలో 13 మంది

**-శనివారంతో ముగిసిన నామినేషన్ల ప్రక్రియ**

**-5న పరిశీలన, 6న ఉపసంహరణ, 7న గుర్తుల కేటాయింపు**

**-10న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్. - ఎన్నికల అధికారి విజారత్ అలీ.**

సంగారెడ్డి ప్రతినిధి జులై 04( ప్రజా కలం):

జోగిపేట చేనేత సహకార ఉత్పత్తి విక్రయ సంఘానికి ఈనెల 10వ తేదీన జరగనున్న ఎన్నికల్లో భాగంగా మొదటి ఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.

ఈ నెల 2వ తేదీ నుంచి ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ శనివారంతో ముగిసినట్లు ఎన్నికల అధికారి విజారత్ అలీ తెలిపారు. మూడు రోజుల్లో 13 నామినేషన్లు మొత్తం మూడు రోజుల వ్యవధిలో 13 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని ఆయన విలేకరులకు వెల్లడించారు.

చేనేత సంఘం పాలకవర్గ ఎన్నికలపై




సభ్యుల్లో ఆసక్తి నెలకొంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, 5వ తేదీన నామినేషన్ల పరిశీలన చేపడతారు. 6వ తేదీన నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. 7వ తేదీన పోటీలో నిలిచిన అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తారు. 10న పోలింగ్, అదే రోజు ఫలితాలు , 10వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు.

పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు చేపట్టి అదే రోజు ఫలితాలు వెల్లడిస్తామని ఎన్నికల అధికారి విజారత్ అలీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ..“కార్మికుల, సభ్యత్వ ఓటర్లు అందరూ మన చేనేత సంఘం అభివృద్ధిని కాంక్షించే, కార్మికుల సంక్షేమం కోసం నిజాయితీగా పనిచేసే అభ్యర్థులను గుర్తించి, ఆలోచించి మీ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలి” అని కోరారు. సంఘం సభ్యులు ఎన్నికల ప్రక్రియకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# అన్ని ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలి

**-ఫార్మర్ రిజిస్ట్రీ వంద శాతం పూర్తి చేయాలి**

**-పంటల వైవిధ్యీకరణ, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలి**

**-సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి.....**

**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**



సంగారెడ్డి, ప్రతినిధి
జులై 04( ప్రజా కలం):

వానాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లకు సూచించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న అన్ని ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలను జిల్లాల్లో విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో వ్యవసాయం, విత్తనాలు, ఎరువుల లభ్యత, ప్రజారోగ్యం, పంటల వైవిధ్యీకరణ, ఫార్మర్ రిజిస్ట్రీ, తాగునీటి సరఫరా, ఇరిగేషన్, విద్య, వాతావరణ మార్పులు, ఉద్యానవనం, సూక్ష్మ సాగునీరు, ఆయిల్ పామ్ విస్తరణ, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, జిల్లాల వారీగా వర్షపాతం పరిస్థితులకు అనుగుణంగా రైతులను ఆయా పంటల సాగుకు ప్రోత్సహించాలని సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ఎలాంటి కొరత లేకుండా సకాలంలో అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాష్ట్రంలో రైతులకు అవసరమైన మేరకు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, నకిలీ విత్తనాల విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు. యూరియా అక్రమ రవాణా, అధిక ధరలకు విక్రయాలు, అక్రమ నిల్వలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే నానో యూరియా వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు.

రైతు రిజిస్ట్రీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో ముందంజలో ఉందని పేర్కొంటూ, అర్హులైన ప్రతి రైతు నమోదు వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యతనిస్తూ వరితో పాటు పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలని, ఆయిల్ పామ్ సాగు విస్తరణ, ఉద్యాన పంటల అభివృద్ధి, సూక్ష్మ సాగునీటి పథకాల అమలును వేగవంతం చేయాలని సూచించారు. వర్షాకాలంలో డెంగ్యూ, చికున్‌గున్యా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి నాణ్యత, పాఠశాలలు, వసతి గృహాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం అమలును మరింత మెరుగుపరిచేందుకు జిల్లాలో సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లాలో విత్తనాలు, ఎరువులకు ఎలాంటి కొరత లేదని, రైతులకు అవసరమైన అన్ని వ్యవసాయ ఇన్‌పుట్లు సకాలంలో అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల సాగు, ప్రభుత్వం ప్రతిపాదించిన సన్నరకం వరి సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నామని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని వేగవంతంగా అమలు చేస్తూ వంద శాతం నమోదు పూర్తి చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని, సింగూర్ ప్రాజెక్ట్ మరమ్మత్తులు జరుగుతున్నాయని, త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటుకు జోగిపేటలో స్థలాన్ని గుర్తించామని తెలిపారు. డెంగ్యూ, చికున్‌గున్యా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధుల నియంత్రణకు అన్ని శాఖల సమన్వయంతో విస్తృత చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, వైద్య ఆరోగ్య, వ్యవసాయ, విద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ప్రజాసేవలో నిజాయితీ, క్రమశిక్షణే**

**ఉద్యోగికి నిజమైన సంపద**

# నిబద్ధతతో ప్రజలకు చేసిన సేవలే శాశ్వత గుర్తింపుగా నిలుస్తాయి

**41 ఏళ్ల నారాయణమూర్తి అంకితభావ సేవలను కొనియాడిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

ఖమ్మం, జూలై 04( ప్రజా కలం న్యూస్)

ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని, విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసిన అధికారులు పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.

కలెక్టరేట్‌లో జూన్ 2026లో పదవీ విరమణ పొందిన తహసీల్దార్ సూపరింటెండెంట్ ఎస్.వి. నారాయణమూర్తికి శనివారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి పాల్గొని నారాయణమూర్తి అందించిన విశిష్ట సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ సేవ అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి లభించే గొప్ప అవకాశమని అన్నారు. నారాయణమూర్తి 41 సంవత్సరాలపాటు వివిధ హోదాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించారని పేర్కొన్నారు. కార్యాలయ నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుత వైఖరితో సహచర ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు.

ప్రభుత్వ విధులను నిర్వహించే ప్రతి ఉద్యోగి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని, పదవులు తాత్కాలికమైనవైనా, సేవల ద్వారా సంపాదించుకున్న మంచి పేరు శాశ్వతంగా నిలిచిపోతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలో ఆయన చూపిన నిబద్ధత, అంకితభావం యువ ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.

పదవీ విరమణ ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, కుటుంబ సభ్యులతో మరింత సమయం గడుపుతూ ఆరోగ్యవంతమైన, ప్రశాంతమైన, ఆనందకరమైన జీవితాన్ని గడపాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జీవితంలో రెండో ఇన్నింగ్స్‌ను కూడా అదే ఉత్సాహంతో ప్రారంభించి సమాజానికి తమ అనుభవాన్ని పంచాలని సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ నారాయణమూర్తి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు నారాయణమూర్తితో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన సేవలను ప్రశంసించారు. కుటుంబ సభ్యులు జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీఓ సునీల్‌రెడ్డి, డీఆర్‌డీఏ శ్రీరాం, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిదీన్, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**వైభవంగా సప్తగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి**

**నూతన ఆలయ ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ఠా మహా**

# కుంభాభిషేక మహోత్సవం

మాదాపూర్:భాగ్యనగరంలో ఆధ్యాత్మిక శోభ విరాజిల్లింది. మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీ భక్తుల జయజయధ్వానాలు, వేదమంత్రాల ఘోషతో మార్మోగిపోయింది. కలియుగ వైకుంఠనాథుడు.. ఆ సప్తగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి నూతన ఆలయ ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ఠా మహా కుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా, కన్నులపండువగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేతంగా కొలువుదీరిన స్వామివారి ప్రాణప్రతిష్ఠ వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చారు..మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో నూతనంగా నిర్మించిన శ్రీదేవి, భూదేవి సమేత సప్తగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం ఆధ్యాత్మిక కాంతులను వెదజల్లుతోంది. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి మంగళాశాసనములతో శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ మహా కుంభాభిషేక మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. గత మూడు రోజులుగా ఆలయంలో శాస్త్రోక్తంగా పూజలు, విగ్రహాల ఊరేగింపు వంటి కార్యక్రమాలతో ఈ ప్రాంతమంతా వైకుంఠాన్ని తలపించింది. మహా కుంభాభిషేకం, సంప్రోక్షణ శాస్త్రోక్తంగా జరిగాయి. పవిత్ర ఘట్టాన్ని కళ్లారా వీక్షించిన భక్తులు తన్మయత్వంతో ‘గోవిందా.. గోవిందా..’ అంటూ నినదించారు..ప్రాణప్రతిష్ఠ అనంతరం నయనోన్మీలనం, దృష్టికుంభం, ప్రథమారాధన, మాత్రాదానం నివేదన, మంగళాశాసనం, శాత్తుమురై ఆళ్వార్ ఆచార్య మర్యాదలను వేద పండితులు ఘనంగా నిర్వహించారు. ఆ తర్వాత స్వామివారి శాంతి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా జరిపించారు.

---

**పంట మార్పిడి, ఆయిల్ పామ్ సాగు విస్తరణకు**

# ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

**– సీఎస్ సంజయ్ జాజు**

- వ్యవసాయం నుంచి ఆరోగ్యం వరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- ఖమ్మం జిల్లాలో తాగునీటి సమస్య లేదు.వరదలకు పూర్తి సన్నద్ధం – జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- వానాకాలం పరిస్థితులు, ప్రజారోగ్యం, వరదల పై జిల్లా యంత్రాంగం అప్రమత్తం ఉండాలి
- సీజన్ లు వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పలు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా

ఖమ్మం, జూలై 04 ( ప్రజా కలం న్యూస్)

పంట మార్పిడి విధానాలు, ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం పెంచేలా రైతులను అధికారులు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వానాకాల పరిస్థితులు, తాగునీటి సరఫరా, వ్యవసాయ అవసరాలు, ఎరువులు-విత్తనాల లభ్యత, ప్రజారోగ్యం, వరదల సన్నద్ధత, విద్యా శాఖ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో 2026 - 27 సంవత్సరానికి 85 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించామన్నారు. దీనికి అనుగుణంగా జిల్లాలలో అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. పంట మార్పిడి విధానాలను అవలంబించాలన్నారు. కూరగాయల సాగు వైపు దృష్టి సారించాలని వివరించారు. సూక్ష్మ సేద్య పద్ధతులు రైతులు పాటించేలా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. యూరియా, డిఎపి, ఇతర కాంప్లెక్స్ ఎరువులన్నీ రైతులకు సరిపడినన్ని అందించాలన్నారు. ఎరువులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు స్వయంగా ఈ అంశంపై పటిష్ట నిఘా ఉంచాలని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను సమీక్షించారు. దేశంలోనే ఫార్మర్ రిజిస్ట్రీలో తెలంగాణ రాష్ట్రం 71.45 శాతం తో మొదటి స్థానంలోఉందని అన్నారు. వర్షాకాలం కాలానుగుణ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధు లు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ జిల్లాలోని పరిస్థితులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. జిల్లాలో ప్రస్తుతం తాగునీటి సమస్య లేదని, మున్నేరు, పాలేరు, వైరా ప్రధాన జలాశయాల నుంచి తాగునీటి అవసరాలకు తగినంత నీరు అందుబాటులో ఉందని తెలిపారు. సాగునీటి పరంగా కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టామని చెప్పారు. విత్తనాల విక్రయ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని, అక్రమాలకు పాల్పడిన ఒకరిపై ఇప్పటికే కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎరువులకు ఎలాంటి కొరత లేదని, యూరియా యాప్ ద్వారా ఎరువుల పంపిణీని సమర్థవంతంగా పర్యవేక్షిస్తున్నామని, రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

ప్రజారోగ్య పరిరక్షణకు అన్ని శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నామని, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో డెంగ్యూ కేసులు తగ్గుముఖం పట్టాయని, ప్రధానంగా పట్టణాలు, పట్టణ శివారు ప్రాంతాల్లో మాత్రమే కొన్ని కేసులు నమోదవుతున్నాయని చెప్పారు.

వరదల సన్నద్ధతపై ఇప్పటికే పలుమార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించామని, అవసరమైతే వెంటనే స్పందించేందుకు ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను ముందస్తుగా సిద్ధంగా ఉంచాలని కోరినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. విద్యాశాఖకు సంబంధించి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల కోసం జిల్లాలో రెండు ప్రాంతాలను గుర్తించినట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులు పద్ధతులు మార్చుకొని స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే స్పందించి దానికి తగ్గట్టు పనులు చేయాలని అధికారులు తమ పరిధిలో ఉన్నవి తప్పనిసరిగా చేయాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవనం, వైద్య ఆరోగ్య శాఖ, సంక్షేమ శాఖ, రెవెన్యూ, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు అందించాలనే లక్ష్యంతో "హర్ ఘర్ జల్ జల్ జీవన్ మిషన్

## గంగారం గ్రామంలో శనివారం "జల్ అర్బన్ దివస్" కార్యక్రమాన్ని ప్రారంభించిన మిషన్ భగీరథ ఏఈ రఘు

మహేశ్వరం, జులై 04,(ప్రజా కలం)

మహేశ్వరం మండలం గంగారం గ్రామంలో "జల్ అర్భన్ దివస్" ఘనంగా నిర్వహణ మహేశ్వరం జల జీవన్ మిషన్ లో భాగంగా కేంద్ర, రాష్ట్ర



ప్రభుత్వాల ఆదేశాల మేరకు మహేశ్వరం మండలం గంగారం గ్రామంలో శనివారం "జల్ అర్భన్ దివస్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిషన్ భగీరథ ఏఈ రఘు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నీటి ట్యాంక్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలశానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయ కొట్టి గ్రామ మహిళ చేత కలశం పట్టించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో "హర్ ఘర్ జల్ – జల్ జీవన్ మిషన్" పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం. నీటిని వృథా చేయవద్దని, వర్షపు నీటిని ఒడిసిపట్టాలని అధికారులు గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, ఉప సర్పంచ్ మహేందర్ తో పాటు గ్రామ వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాయపోల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

సిద్దిపేట ప్రజకలం జూలై 04.

దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి శనివారం రాయపోల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండల కేంద్రంలో డ్రైనేజీ పనులు, మహిళా భవన నిర్మాణ పనులకు కొబ్బరికాయ



కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం లింగారెడ్డిపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. అదే గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కుమ్మరి కిష్టమ్మ, రజిత--రాజు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తిమ్మకపల్లి గ్రామంలో డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో ఉమ్మడి దౌల్తాబాద్--రాయపోల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, రాయపోల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాల దుర్గాప్రసాద్ ముదిరాజ్, దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పడాల రాములు, సీనియర్ నాయకులు కిష్టారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు తప్పెట సుధాకర్, మాజీ ఉపాధ్యక్షుడు అంకిరెడ్డిపల్లి ప్రభాకర్ రెడ్డి, వీరానగర్ ఉప్పరి రాజు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్పీని సన్మానించిన చినురి అనిల్ గుప్తా

సంగారెడ్డి ప్రజా కలం ప్రతినిధి జులై 04

సంగారెడ్డి కల్లేరు పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఎస్పీ పారితోష్ పంకజ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డిని శాల్వాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చీ నూరి అనిల్ గుప్తా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లేరు పోలీస్ స్టేషన్ ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యేకు ఎస్పీకి శుభాకాంక్షలు తెలుపుతున్నట్టు మండల ప్రజలు పోలీస్ వారి న్యాయమైన సేవల కొరకు ఎల్లప్పుడు పోలీసువారి సేవలను సాద్వినియోగం చేసుకోవాలని పోలీసు వారు ప్రజల రక్షణ కొరకు ఉంటారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు పోలీసులు ఉన్నారు





# ఘనంగా శ్రీ వాసవి మాత ఆలయ వార్షికోత్సవ వేడుకలు

## అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి సామూహిక కుంకుమార్చన గోపూజ, అమ్మవారికి పాలతో అభిషేకం

గజ్వేల్:04 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి) గజ్వేల్ రామాలయంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి అభిషేకం, గోపూజ,సామూహిక కుంకుమార్చన వాసవి పారాయణం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదం అందజేశారు,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని,వాసవి మాత అనుగ్రహం అందరి పై ఉండాలని ఆకాంక్షించారు అనంతరం ఆర్యవైశ్య నాయకులు సిద్ది బిక్షపతి,జగ్గయ్య గారిశేఖర్, గోలీ సంతోష్,నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ అందరికీ వాసవి మాత అనుగ్రహం ఉండాలని కోరుకుంటూ ఆలయ వార్షికోత్సవ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి అమ్మవారి అనుగ్రహం ఉ ంటుందని అన్నారు, ప్రతి ఒక్కరు దైవభక్తి సేవ గుణం కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆర్యవైశ్య నాయకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సాయుధ పోరాటాన్ని రగిలించిన వీరుడు "దొడ్డి కొమురయ్య"

## -నిజాం ఏలుబడిలో సామాన్యుల జీవితాలు స్వేచ్ఛలేని బానిస బ్రతుకులు
## -సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు
## -"సీపీఎం ఆధ్వర్యంలో" ఘనంగా కొమురయ్య వర్ధంతి




సంగారెడ్డి ప్రతినిధి జులై 04( ప్రజా కలం):

తెలంగాణ సాయుధ పోరాటాన్ని రగిలించిన వీరుడు దొడ్డి కొమురయ్య అని, నిజాం ఏలుబడిలో సామాన్యుల జీవితాలు స్వేచ్చలేని బానిస బ్రతుకులుగా బ్రతికారని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. ఈరోజు సంగారెడ్డి సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి నివాళ్ళు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య స్ఫూర్తితోనే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం బానిస బతుకులకు వ్యతిరేకంగా సామాన్య జనం నడిపిన చైతన్య జ్వాల.. తెలంగాణ సాయుధ పోరాటం అని జయరాజు పేర్కొన్నారు. దొరల పాలనను, నిజాం రాచరిక వ్యవస్థను కూలదోసిన చరిత్ర.. తెలంగాణ సాయుధ పోరాటానికి ఉందని వెల్లడించారు. ఆ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య నిలిచారన్నారు. పేదల బతుకులు, కార్మికుల బతుకులు ఇంకా మారలేవని నేటికి వెట్టి చాకిరే చేస్తున్నారని, సమానత్వం, చట్టాలు సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని, వాటి కొరకు మరో పోరాటాలు చేయుటకు ఐక్యమత్యంతో ఉద్యమించాలన్నారు. ఈ క్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం, మాణిక్, రామచందర్, సాయిలు, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్, నాగేశ్వర్ రావు, యాదగిరి, కృష్ణ, నాయకులు రమేష్ గౌడ్, బాగారెడ్డి, సురేశ్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# మూడోసారి గెలిచి, పేద ప్రజలను ముంచారు

## - బీజేపీ నేత కాంతారావు - బాధితులకు న్యాయం చేయాలి,
## - అక్రమాలు చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్
## ఛత్రి గడ్డ ప్రభుత్వ భూమి 15 ఏళ్లుగా బీజేపీ పోరాటం



కంటోన్మెంట్: జులై 4: ప్రజాకలం ప్రతినిధి

రాజకీయ అండదండలతో పేదల రక్తాన్ని తాగుతూ, భూ కబ్జాలకు పాల్పడుతున్న భూ బకాసురులను కోర్టు కు ఈడచుట్టామని బీజేపీ నేత కాంతారావు హెచ్చరించారు. బోయినపల్లి లోని హస్మాత్ పేట్ వద్ద ఉన్న సర్వే నంబర్ ఒకటిలో ప్రభుత్వ భూమిని పేదలకు అమ్ముకొని కోట్ల రూపాయలు వెనకేసుకున్నారని ఆయన ఆరోపించారు. మూడోసారి నమ్మి గెలిపించినందుకు ప్రజల గొంతు కోస్తూ, సామాన్యులను నట్టేట ముంచిన స్థానిక ఎమ్మెల్యే, మాజీ కార్పోరేటర్ అసలు రంగు బయటపడనుండని వెల్లడించారు.ఆయన ఒక గజదొంగలా వ్యవహరిస్తూ, తన బలగాన్ని బాగుపరుచుకోవడమే లక్ష్యంగా కోట్ల రూపాయల భూ కుంభకోణం నియోజకవర్గంలో తీవ్ర సంచలనంగా మారిందన్నారు. నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇస్తామంటూ నమ్మబలికిన ఎమ్మెల్యే, ఆయన అనుచరవర్గం ప్రభుత్వ భూమిని పేదలకు కట్టబెట్టి ఒక్కొక్కరి నుండి ఏకంగా 30 లక్షల రూపాయల చొప్పున వసూలు చేశారని స్పష్టం చేశారు.60 గజాల స్థలాన్ని కొన్న వారి నుంచి రూ. 30 లక్షలకు, అంటే గజం రూ. 50 వేల చొప్పున విక్రయించి, తప్పుడు పత్రాలు సృష్టించి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. తీరా చూస్తే ఆ స్థలాలన్నీ ప్రభుత్వం భూమి అని హైడ్రా స్వాదీనం చేసుకోవడంతో స్థానికులు భయాందోళనలో ఉన్నారని తెలిపారు. కేవలం స్వలాభం కోసం ఏకంగా 8 చెరువులను కబ్జా చేసి, వాటిని పూర్తిగా కుంచించుకుపోయేలా చేశారని వెల్లడించారు. ప్రభుత్వ భూమిని నోటరీ పేరుతో అమ్మకాలు చేశారాని దుమ్మెత్తారు. అధికారులు రంగంలోకి దిగి అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంతో, పేదలు, రోజూ వారి కూలీలు తమ కష్టార్జితము బూడిదలో పోసిన పన్నీరు అయ్యిందని వెల్లడించారు. భూమి కొనుకున్న 200 మంది అమాయక నిరుపేదలు రోడ్డున పడ్డారని, ఇటు డబ్బులు పోయి, అటు ఇళ్లు కూలిపోయి బాధితులు కన్నీరుమున్నీరవుతుంటే, తప్పు చేసిన ఎమ్మెల్యే ఇప్పుడు చట్టం నుండి తప్పించుకునేందుకు విఫలయత్నాలు చేస్తున్నారని వెల్లడించారు. ఈఉదంతంపై భారతీయ జనతా పార్టీ సీరియస్ గా తీసుకుందని,సామాన్యులను మోసం చేసి, చెరువులను మింగేసిన ఈ గజదొంగలను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టే ప్రసక్తే లేదని బీజేపీ శ్రేణులు హెచ్చరించాయి. మోసపోయిన ప్రతి ఒక్కరికీ వారు చెల్లించిన రూ. 30 లక్షల సొమ్మును తక్షణమే తిరిగి ఇప్పించేలా,రోడ్డున పడ్డ 200 కుటుంబాలకు ప్రభుత్వమే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమాలకు పాల్పడిన అమ్మిని వారికి, ఎమ్మెల్యే, మాజీ కార్పోరేటర్ కు కఠిన శిక్ష పడే వరకు బాధితుల పక్షాన నిలబడి పోరాడుతామని, నిరుపేదలకు ఖచ్చితంగా న్యాయం చేస్తామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగుల తిరుపతి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, రవి కుమార్ గౌడ్, రమేష్ శేఖర్,హర్జీత్ సింగ్,కార్తీక్, కుమార్,రవి,మహేష్, వరుణ్, స్థానికులు పాల్గొన్నారు.





# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

## మహేశ్వరంలో దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి
## సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి దత్తు నాయక్

మహేశ్వరం, జులై 04,(ప్రజా కలం)

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి ఘనంగా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దొడ్డి కొమురయ్య భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం మట్టి మనుషులను ఏకం చేసి ఆంధ్ర మహాసభలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి దత్తు నాయక్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు కర్రోల చంద్రయ్య, మహేశ్వరం ఉపసర్పంచ్ జోరాల రమేష్, బాలరాజు, సురేష్ యాదగిరి పరమేష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వధువుకు రూ.10 వేల ఆర్థిక సహాయం

గజ్వేల్ నియోజకవర్గం:04 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లోని కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామానికి చెందిన దివ్య అనే యువతి వివాహ ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ సభ్యులు



మాట్లాడుతూ,మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు ఆదేశాల మేరకు ఈ సహాయ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సమాజంలో ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే సంస్థ లక్ష్య మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రవీందర్ గౌడ్, మల్లికార్జున్,నందకుమార్,కృష్ణ, నితిన్ రెడ్డి,భాను,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదు అందిన వెంటనే స్పందించాలి

## -మెదక్ రూరల్ సీఐ కృష్ణమూర్తి.

మెదక్ ప్రజా కలం ప్రతినిధి జూలై 04

పోలీస్ స్టేషన్ కు వచ్చి బాధితులు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించాలని మెదక్ రూరల్ సిఐ కృష్ణమూర్తి సూచించారు. హవేలీ గానాపూర్, పాపన్నపేట్ మెదక్ రూరల్, కొల్చారం పాపన్నపేట్ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలతో నెలసరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదుదారుల పట్ల వెంటనే స్పందించి వారికి పోలీస్ సహాయం అందించాలని సూచించారు వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట జరగకుండా చూడాలని, రెగ్యులర్గా వాహనాల తనిఖీలు నిర్వహించాలని అన్నారు. 100 డయల్ కు స్పందించాలని తెలిపారు. ప్రతి కేసు విషయంలో తప్పకుండా పరిశీలించాలని అన్నారు. నెంబర్ లేని వాహనాలు కనపడితే ఆ వాహనం ధ్రువపత్రాలు తప్పకుండా పరిశీలించాలని అన్నారు. గుర్తుతెలియని వ్యక్తులను నమ్మి ప్రజలు మోసపోకూడదని తెలిపారు పోలీసులు ప్రజలకు సహాయం చేసేందుకు ఉన్నారు అనే విషయం ప్రజల్లో తెలియజేయాలని తెలిపా రు. మైనర్ వివాహాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు లింగం, సత్యనారాయణ శ్రీనివాస్ గౌడ్, మొయినావుద్దీన్ ఉన్నారు





# మన్యం వీరుడికి అమీన్పూర్‌లో ఘన నివాళి..

పటాన్‌చెరు, జులై 4 (ప్రజా కలం) ప్రతినిధి

భారత స్వాతంత్ర్య సమరంలో గిరిజనుల హక్కుల కోసం పోరాడి బ్రిటిష్ పాలకులను ఎదిరించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని అమీన్పూర్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఎన్ఎస్ఎల్ కాలనీ కూడలిలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ, గిరిజనులు, బడుగు బలహీన వర్గాలను స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములను చేసిన మహోన్నత నాయకుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఆయన దేశభక్తి, త్యాగనిరతి, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నవనీత జగదీష్, ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, బిజిలి రాజు, సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి, దాసు యాదవ్, చంద్రశేఖర్, ఐలాపూర్ నర్సింగ్‌రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొని అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు అర్పించారు..

# కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్యకు ఘన నివాళి

గజ్వేల్:04 జులై 2026 (ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం తెలంగాణ అమరవీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా గజ్వేల్ తాలూకా కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు



వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు మాట్లాడుతూ నిజం నిరంకుశ పాలనకు,భూస్వాముల దౌర్జన్యాలకు,వ్యతిరేకంగా సాగిన పోరాటంలో దొడ్డి కొమరయ్య పోషించిన పాత్ర చిరస్మరణీయమని, కొనియాడారు,ఆయన చిందించిన రక్తపు చుక్కే తెలంగాణ ఉద్యమానికి మహా జ్వాలగా మారిందని,పీడిత ప్రజల విముక్తి కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు అని అన్నారు. వారి స్ఫూర్తిని తీసుకొని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరుకుంటూ, కురుమల హక్కుల సాధనకు, సంఘం బలోపేతానికి అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు తుప్పతి ఆంజనేయులు కురుమ,పులి బాలచంద్రం,కుకునూరు పల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కందూరి అయిలయ్య,జాలిగామ ఉప సర్పంచ్ పుల్ల కొమురయ్య, ఓబులేష్,బండారి కిష్టయ్య, మంహాకాళీ చంద్రయ్యా,బైరి మల్లేశం,జిల్లా మల్లేశం,జోగిని లక్ష్మణ్,మాసాన్పల్లి కృష్ణ, క్యాసారం కన్నా,ఇటిక్యాల భాస్కర్,నాగరాజు,నర్సింలు, రాజు,అశోక్,ప్రశాంత్,భాను,కురుమ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# బాలికల బడికి ఏక్తా బహుమతి..

పటాన్ చెరు, జూలై 4 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్ చెరులోని ప్రభుత్వ బాలికల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థినుల కోసం ఏక్తా--86 స్వచ్ఛంద సేవా బృందం ప్రజావినియోగ ధ్వని వ్యవస్థను అందించి మరోసారి సేవాభావాన్ని చాటుకుంది. శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఏక్తా--86 బృందం పాఠశాలకు ధ్వని ప్రసార పరికరాలను బహూకరించింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు జయరాం రెడ్డి మాట్లాడుతూ, ఏక్తా--86 స్వచ్ఛంద సంస్థ ఏర్పడి 20 సంవత్సరాలు పూర్తయ్యాయని ఈ కాలంలో సమాజానికి ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు ఈ ఏడాది నిర్వహిస్తున్న మూడో సేవా కార్యక్రమం ఇదేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రభాకర్ గుప్తా, ఖదీర్, నరసింహ, వెంకట్ రెడ్డి, రవీంద్ర చారి, మురళీధర్ వర్మ, కొమరగూడెం వెంకటేష్, నరసింహులు, గణేష్ మహేందర్, సుధాకర్, కుమార్, రమేష్, లక్ష్మణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్పందన, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు..





# బీరంగూడ--అమీన్పూర్ అభివృద్ధిపై.. కాంగ్రెస్ గళం..!

## -బీరంగూడ--అమీన్పూర్ అభివృద్ధి పనులకు వేగం పెంచాలని జోనల్ కమిషనర్‌కు వినతి..

పటాన్‌చెరు, జూలై 4 (ప్రజా కలం) ప్రతినిధి

బీరంగూడ, అమీన్పూర్ డివిజన్‌లలో పెండింగ్‌లో ఉన్న మౌలిక సదుపాయాల పనులను తక్షణమే ప్రారంభించాలని కోరుతూ అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ సూచన మేరకు రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామిని కలిసి బీరంగూడ, అమీన్పూర్ సమస్యలను శశిధర్ రెడ్డి వివరించారు. మంత్రి సూచనలతో అదే వినతిపత్రాన్ని జోనల్ కమిషనర్‌కు అందజేశారు. వినతిపత్రంలో నవ్యనగర్, నర్రెగూడెం, వాణినగర్, సుల్తాన్‌పూర్, కిష్టారెడ్డిపేట, నారాయణరెడ్డి కాలనీ, సాయి కాలనీ, జయలక్ష్మీనగర్ తదితర ప్రాంతాల్లో సిమెంట్ కాంక్రీట్ రహదారులు, మురుగునీటి కాలువలు, తాగునీటి వసతి సహా 22 అభివృద్ధి పనులను ప్రస్తావించారు. శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.

మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యేలా అధికారులతో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. జోనల్ కమిషనర్ వినతిపత్రాన్ని స్వీకరించి సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో అంచనాలు సిద్ధం చేయించి, ప్రాధాన్యత ఆధారంగా పనులు చేపట్టే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ దేవాలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, మన్నే రవీందర్, రమేష్ యాదవ్, ఈశ్వర్ రెడ్డి, మహేష్ గౌడ్, సురేష్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు..

# వినాయక హిల్స్ ఫేజ్--2లో డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు శ్రీకారం

## ఏఐసీసీ విచార్ విభాగ్ కో- ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



మహేశ్వరం, జులై 04, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం అల్మాస్‌గూడలోని వినాయక హిల్స్ ఫేజ్--2లో రోడ్డు నెం.18, 19లలో నూతన డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను ఏఐసీసీ- విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ ఎదుల్ల ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.

ప్రతి కాలనీ అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. వినాయక హిల్స్ ఫేజ్--2 కాలనీవాసులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఈ పైప్‌లైన్ పనులు ప్రారంభం కావడం హర్షణీయమన్నారు. ఈ అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని తెలిపారు. ఈ పనులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ, పరిశ్రమలు శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సహకారం, మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి చొరవతో మంజూరై ప్రారంభం కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినాయక హిల్స్ ఫేజ్--2, కాలనీవాసులు రాములు గౌడ్, మల్లేష్ యాదవ్, రవీందర్రావు, వసంత్ నాయక్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, ప్రేమ్ సాగర్, రమేష్, శ్రీకృష్ణుడు, శర్మ (పంతులు) కాంగ్రెస్ నాయకులు, యూసుఫ్ రెడ్డి, జగాల్ రెడ్డి,ధన్సింగ్ నాయక్, వినోద్ నాయక్, మత్రు నాయక్, మహేష్ గౌడ్,కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి చేనేత సహకార సంఘం ఎన్నికలు:

## నామినేషన్ ప్రక్రియ ముగింపు.. 25 నామినేషన్లు దాఖలు



గజ్వేల్:04 జూలై 2026 (ప్రజా కలం ప్రతినిధి ) గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలి చేనేత సహకార సంఘం ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియ శనివారం ముగిసింది. గత మూడు రోజులుగా కొనసాగిన నామినేషన్ల స్వీకరణ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు పూర్తయిందని ఎన్నికల అధికారి చిన్నాల గౌతం తెలిపారు. సంఘంలో మొత్తం 236 మంది ఓటర్లు ఉన్నారని,మొత్తం 9 మంది డైరెక్టర్లను ఎన్నుకోనున్నట్లు ఆయన చెప్పారు. ఇందులో ఇద్దరు మహిళలకు,ఏడుగురు పురుషులకు డైరెక్టర్ స్థానాలు కేటాయించినట్లు వెల్లడించారు. నామినేషన్ గడువు ముగిసే నాటికి ముగ్గురు మహిళలు,22 మంది పురుషులు కలిపి మొత్తం 25 నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు. ఆదివారం నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) నిర్వహించనున్నట్లు,జూలై 6న నామినేషన్ల ఉపసంహరణ,తుది అభ్యర్థుల జాబితా ప్రకటించడం, ఎన్నికల గుర్తుల కేటాయింపు చేపట్టనున్నట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు. ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని చేనేత సహకార సంఘంలో మాజీ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గాడిపల్లి శ్రీనివాస్‌తో పాటు పలువురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అంతకుముందు చేనేత కార్మికుల ప్రతీకాత్మక విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు తలకొక్కుల దుర్గాప్రసాద్, ఆడెపు బాలచంద్రం,మాజీ అధ్యక్షుడు గాడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ,చేనేత సహకార సంఘం అభివృద్ధికి కృషి చేసే అభ్యర్థులను గుర్తించి సభ్యులు తమ అమూల్యమైన ఓటు వేయాలని కోరారు. గజ్వేల్ చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి చేసి,మగ్గాల సంఖ్య తగ్గకుండా కొత్త వీవర్లను ప్రోత్సహించే నాయకత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. పద్మశాలి కార్మికుల సంక్షేమం,చేనేత సహకార సంఘం అభివృద్ధే తమ లక్ష్యమని,గతంలో సంఘ అధ్యక్షుడిగా,సహకార సంఘంలో పనిచేసిన అనుభవంతో సభ్యులకు మరింత మెరుగైన సేవలు అందిస్తానని గాడిపల్లి శ్రీనివాస్ తెలిపారు. చేనేత సహకార సంఘం సభ్యులు,ఓటర్లు అంకితభావంతో పనిచేసే అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం సభ్యులు,ఓటర్లు,పద్మశాలి కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో బీరంగూడ

## బీరంగూడలో పర్యటన.. 4,745 గజాల్లో పార్క్‌కు హామీ, సమస్యల పరిష్కారంపై అధికారులకు ఆదేశాలు..

పటాన్‌చెరు, జూలై 4 (ప్రజా కలం) ప్రతినిధి

అమీన్పూర్ పరిధిలోని కాలనీల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు శనివారం బీరంగూడ డివిజన్‌లోని సిద్ధార్థ కాలనీ, ప్రణీత్ కౌంటీ మిత్ర విహార్ కాలనీల్లో పర్యటించి స్థానికులతో సమావేశమై సమస్యలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా గ్రీన్ మెడోస్, మిత్ర విహార్ కాలనీల మధ్య ఉన్న 4,745 గజాల



స్థలంలో ఆధునిక సౌకర్యాలతో పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఓపెన్ జిమ్, సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఉదయం ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలను గుర్తించి నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరు పాల్గొని స్థానికంగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేయాలి

## మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

## రంగారెడ్డి జిల్లా జనరల్ వైస్ ప్రెసిడెంట్ గా బొక్క జంగారెడ్డి

## జనరల్ సెక్రటరీ గా డిల్లి శ్రీధర్

మహేశ్వరం, జులై 04, (ప్రజా కలం)

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేయాలని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. రంగారెడ్డి





జిల్లా జనరల్ వైస్ ప్రెసిడెంట్ గా నియమితులైన బొక్క జంగారెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ గా నియమితులైన డిల్లి శ్రీధర్ ని నియోజకవర్గం ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా పదవి ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు చల్ల నర్సింహా రెడ్డి నియోజకవర్గం ఇంచార్జికిచెన్నగారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తతెలిపారు. పార్టీ పటిష్టతకు కృషి చేసి 2028 ఎన్నికల లో రంగారెడ్డి జిల్లా లో ఎక్కువ స్థానాలు గెలవడమే లక్ష్యం గా పని చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో టిపీసీసీ మెంబర్ దేపా భాస్కర్ రేడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ మెంబర్ సరికొండ మల్లేష్,మండల్ యూత్ ప్రెసిడెంట్ సొడపు వెంకటేష్ గౌడ్, సొసైటీ మాజీ చైర్మన్ సతినేని వెంకట్ రెడ్డి మాజీ సర్పంచ్ ఇంజమూరి రామచంద్ర రెడ్డి, సొసైటీ డైరెక్టర్ లు ప్రశాంత్ కుమార్ అండెకర్ సురేందర్ ,సరికొండ జగన్ గ్రామ ప్రెసిడెంట్ మొహమ్మద్ రహీమ్ ముచర్ల నరసింహ, సూరసాని గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన

## భారత ఎన్నికల సంఘం సీఈవో జయచంద్ర రెడ్డి

## అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి

రాజేంద్రనగర్, జూలై 04, (ప్రజా కలం)

భారత ఎన్నికల సంఘం సీఈవో జయచంద్ర రెడ్డి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ )లో భాగంగా జరుగుతున్న ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ ప్రక్రియను అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ డిప్యూటీ కమిషనర్ బి. సురేందర్ రెడ్డి కలిసి బండ్లగూడ జాగీర్, సర్కిల్ నెం.19 పరిధిలో ఇంటింటికి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.




అధికారులు ఫీల్డ్ స్థాయిలో చేపడుతున్న చర్యలను పరిశీలించి, ఫారమ్‌ల పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అలాగే ప్రతి అర్హులైన ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారమ్ అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఐ.ఎఫ్.ఎస్.సి.ఎ. అనుమతితో గిఫ్ట్ సిటీలో తొలి భౌతిక కమోడిటీ ఫండ్

# తొలి గోల్డ్ ఫండ్‌ను ప్రారంభించిన అర్ధ భారత్

ముంబై, జూలై 04 (ప్రజా కలం ప్రతినిధి)

భారతదేశపు ప్రముఖ ఆర్థిక కేంద్రంగా గుర్తింపు పొందిన గిఫ్ట్ సిటీలోని ప్రముఖ ఫండ్ మేనేజ్‌మెంట్ సంస్థ అర్థ భారత్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ ఐ.ఎఫ్.ఎస్.సి. ఎల్.ఎల్.పి., అర్థ భారత్ ఫిన్‌మెట్ ఫిజికల్ గోల్డ్ ఫండ్ ను ప్రారంభించింది. ఇది దేశంలోనే తొలి భౌతిక కమోడిటీ ఫండ్ కావడంతో పాటు, గిఫ్ట్ సిటీ నుంచి ప్రారంభమైన తొలి గోల్డ్ ఫండ్ కూడా కావడం విశేషం. ఐ.ఎఫ్.ఎస్.సి.ఎ. చట్టం కింద కమోడిటీ ట్రేడింగ్‌ను ఆర్థిక ఉత్పత్తిగా గుర్తిస్తూ 2026 జనవరి నుంచి అమల్లోకి వచ్చిన ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్స్ అథారిటీ అధికారిక నోటిఫికేషన్ అనంతరం ఈ ఫండ్‌ను ప్రారంభించారు. గిఫ్ట్ సిటీ నియంత్రణ సంస్థ రూపొందించిన అనుకూల నియంత్రణ వ్యవస్థకు కొనసాగింపుగా ఈ చారిత్రాత్మక ప్రారంభం మరో కీలక మైలురాయిగా నిలవనుంది.

"ఈ ప్రాంతంలో గిఫ్ట్ సిటీని అగ్రగామి అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రంగా నిలబెట్టేందుకు దోహదపడే వినూత్న ఆర్థిక ఉత్పత్తుల అభివృద్ధిని ప్రోత్సహిస్తూ, పరిశ్రమతో కలిసి పటిష్ఠమైన నియంత్రణ వ్యవస్థను రూపొందించినందుకు ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్స్ అథారిటీకి మేము కృతజ్ఞతలు తెలుపుతున్నాము," అని అర్థ భారత్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ ఐ.ఎఫ్.ఎస్.సి. ఎల్.ఎల్.పి. మేనేజింగ్ పార్ట్‌నర్ సచిన్ సావ్రికర్ తెలిపారు.

**వ్యూహాత్మక భాగస్వామ్యం మరియు పెట్టుబడి లక్ష్యం**

ఈ ఓపెన్-ఎండెడ్, నిష్క్రియాత్మకంగా నిర్వహించే ఫండ్‌ను, సింగపూర్‌కు చెందిన విలువైన రంగ నిపుణ సంస్థ ఫిన్‌మెట్ భాగస్వామ్యంతో ప్రారంభించారు. ఇందులో ఫిన్‌మెట్ పెట్టుబడి వ్యవహరిస్తుంది. ఈ పథకం అంతర్జాతీయ స్పాట్ గోల్డ్ ధరలను అత్యల్ప ట్రాకింగ్ లోపంతో అనుసరించేలా రూపొందించబడింది. ఇందుకోసం, ఫండ్ తన మొత్తం ఆస్తుల్లో కనీసం 95 శాతంను లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్ (ఎల్.బి.ఎం.ఎ.) ప్రమాణాలకు అనుగుణమైన గోల్డ్ బార్స్ లో పెట్టుబడి పెడుతుంది. ఈ బంగారు కడ్డీలు గిఫ్ట్ సిటీ ప్రధాన కార్యాలయంగా ఉన్న ఇండియా ఇంటర్నేషనల్ బులియన్ ఎక్స్ఛేంజ్ (ఐ.ఐ.బి.ఎక్స్.)లో ట్రేడింగ్ చేయబడతాయి. ఐ.ఐ.బి.ఎక్స్. అనేది ఎన్.ఎస్.ఇ., ఎన్.ఎస్.డి.ఎల్., సి.డి.ఎస్.ఎల్., ఎం.సి.ఎక్స్. మరియు బి.ఎస్.ఇ. అనుబంధ సంస్థల ఉమ్మడి భాగస్వామ్య సంస్థ (జె.వి.).

ఈ ఫండ్‌లో వారానికొకసారి పెట్టుబడులు మరియు రిడెంప్షన్ల సౌకర్యం అందుబాటులో ఉంటుంది. దీంతో, భౌతిక కమోడిటీలపై ఆధారపడిన ఫండ్ నిర్మాణాల్లో సాధారణంగా లభించని స్థాయిలో పెట్టుబడిదారులకు లిక్విడిటీ లభిస్తుంది. అలాగే, అర్థ భారత్ ఫిన్‌మెట్ ఫిజికల్ గోల్డ్ ఫండ్ వార్షిక ప్రాతిపదికన కేవలం 0.65 శాతం మొత్తం వ్యయ నిష్పత్తి (టి.ఇ.ఆర్.)తో అత్యంత పోటీతత్వ వ్యయ నిర్మాణాన్ని అందిస్తోంది.

**ప్రత్యేక రిడెంప్షన్ సౌకర్యం మరియు సురక్షిత నిల్వ**

"మా పథకం గిఫ్ట్ సిటీలోని, ఐ.ఎఫ్.ఎస్.సి.ఎ. నియంత్రణలో పనిచేసే ఇండియా ఇంటర్నేషనల్ డిపాజిటరీ ×ఖీూజ (ఐ.ఐ.డి.ఐ.) బీమా రక్షణ కలిగిన భద్రతా నిల్వ కేంద్రాల్లో నిల్వ ఉంచిన భౌతిక బంగారంలో పెట్టుబడి పెడుతుంది," అని సావ్రికర్ తెలిపారు. గిఫ్ట్ సిటీ నుంచి ప్రారంభమైన తొలి భౌతిక బంగారం ఆధారిత ఫండ్కు మరో ప్రత్యేక విశిష్టత (యు.ఎస్.పి.) కూడా ఉందని ఆయన పేర్కొన్నారు. "మా పథకం ద్వారా పెట్టుబడిదారులు తమ యూనిట్లను రిడీమ్ చేసుకునే సమయంలో, సర్టిఫైడ్ ఫిజికల్ గోల్డ్ బార్స్ లేదా వాటికి సమానమైన నగదు రూపంలో మొత్తాన్ని స్వీకరించే అవకాశాన్ని కల్పించడం కూడా మరో తొలి ప్రత్యేకత," అని సావ్రికర్ తెలిపారు.

**బంగారంలో పెట్టుబడికి అనుకూల పరిస్థితులు: పనితీరు మరియు పెట్టుబడుల వైవిధ్యీకరణ**

ప్రస్తుతం బంగారం ధరలు జనవరిలో నమోదైన గరిష్ఠ స్థాయితో పోలిస్తే సుమారు 28 శాతం తక్కువగా ట్రేడవుతున్న నేపథ్యంలో, మధ్యకాలిక మరియు దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు ఇది వ్యూహాత్మకంగా అనుకూలమైన ప్రవేశ అవకాశమని అర్థ భారత్ భావిస్తోంది. ప్రపంచంలో అత్యధికంగా బంగారాన్ని వినియోగించే దేశాల్లో భారతదేశం ఎప్పటికప్పుడు తొలి రెండు లేదా మూడు స్థానాల్లో నిలుస్తోంది. సంపదను భద్రపరచుకునే సాధనంగా, అలాగే అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక రక్షణగా బంగారంలో పెట్టుబడి పెట్టాలని భారతీయ గృహిణుల సంప్రదాయ విశ్వాసం కూడా దీనికి బలమైన ఆధారంగా నిలిచింది. పెట్టుబడిదారులకు బంగారం విశేషమైన రాబడులను అందించింది. 2026 జూన్ 30 నాటికి, గత 10 సంవత్సరాల్లో బంగారం 13.7 శాతం చక్రవడ్డీ వార్షిక వృద్ధి రేటు (సి.ఎ.జి.ఆర్.)ను నమోదు చేయగా, గత 5 సంవత్సరాల్లో 20.4 శాతం సి.ఎ.జి.ఆర్., అలాగే గత ఒక సంవత్సరంలో సుమారు 20 శాతం రాబడిని అందించింది.

"ఏ పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలోనైనా బంగారాన్ని అనివార్యమైన ఆస్తిగా నిలబెట్టే మూడు కీలకమైన నిర్మాణాత్మక ప్రయోజనాలు ఉన్నాయి. అవి ఏమిటంటే, ఈక్విటీ మార్కెట్లతో దాదాపు శూన్య సహసంబంధం, కౌంటర్‌పార్టీ మరియు ఆంక్షల꧁1ꦫ ప్రమాదాల నుంచి స్వేచ్ఛ, అలాగే దీర్ఘకాలంలో పోటీతత్వ రాబడులను అందించే సామర్థ్యం," అని సావ్రికర్ తెలిపారు.

**ఈ మూడు ప్రధాన నిర్మాణాత్మక ప్రయోజనాలు ఇవి:**

- దాదాపు శూన్య సహసంబంధం: ఎస్ మరియు పీ 500 సూచీతో బంగారం సహసంబంధ గుణకం కేవలం 0.02 మాత్రమే. దీంతో ఈక్విటీ మార్కెట్లలో హెచ్చుతగ్గులు వచ్చినా, బంగారం ధరలు వాటితో దాదాపు సంబంధం లేకుండా కదిలే అవకాశం ఉంటుంది.
- కౌంటర్‌పార్టీ రిస్క్ లేకపోవడం: సార్వభౌమ రుణ ప్రమాదం లేదా అంతర్జాతీయ ఆంక్షల ప్రభావానికి లోబడని ఏకైక అంతర్జాతీయ నిల్వ ఆస్తి బంగారమే.
- పోటీతత్వ రాబడులు: 2001 నుంచి బంగారం వార్షిక ప్రాతిపదికన 12.1 శాతం చక్రవడ్డీ వార్షిక వృద్ధి రేటును నమోదు చేయగా, అదే కాలంలో ఎస్ మరియు పీ 500 మొత్తం రాబడి 10.4 శాతం మాత్రమే నమోదైంది. దీంతో బంగారం మెరుగైన దీర్ఘకాలిక రాబడులను అందించింది.

"2022లో బాండ్లు మరియు ఈక్విటీలు ఒకేసారి పతనమైనప్పటికీ, బంగారం తన స్థిరత్వాన్ని నిలబెట్టుకుంది. దీంతో సంప్రదాయ 60/40 పెట్టుబడి నమూనా ప్రభావంపై ప్రశ్నలు తలెత్తాయి. బలమైన పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలో బంగారం బాండ్లకు ప్రత్యామ్నాయం కాదు; అది పోర్ట్‌ఫోలియోకు నిజమైన మూడో కీలక ఆధారం," అని సావ్రికర్ పేర్కొన్నారు.

**ప్రపంచ స్థాయి నైపుణ్యం మరియు సురక్షిత సంరక్షణ**

ఐ.ఐ.డి.ఐ. బీమా రక్షణ కలిగిన, ఐ.ఎఫ్.ఎస్.సి.ఎ. నియంత్రణలో పనిచేసే భద్రతా నిల్వ కేంద్రాలను వినియోగించడం ద్వారా, పాశ్చాత్య కస్టోడియన్ నెట్‌వర్క్‌లపై ఆధారపడకుండా వేరు చేసి నిల్వ చేసే విధానంతో ఈ ఫండ్ పెట్టుబడిదారులకు "వ్యూహాత్మక వైవిధ్యీకరణ"ను అందిస్తోంది.

ప్రపంచవ్యాప్తంగా విస్తృతమైన బులియన్ మార్కెట్ నెట్‌వర్క్ అనుభవాన్ని కలిగిన ఫిన్‌మెట్, ఇండియా ఇంటర్నేషనల్ బులియన్ ఎక్స్ఛేంజ్ (ఐ.ఐ.బి.ఎక్స్.) ట్రేడింగ్ విధానాలు, లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్ (ఎల్.బి.ఎం.ఎ.) ధరల నిర్ణయ వ్యవస్థ, అలాగే ప్రపంచ కేంద్ర బ్యాంకుల కార్యకలాపాలకు సంబంధించిన అంశాలపై ఈ ఫండ్‌కు పెట్టుబడి సలహాలు అందిస్తోంది. ఈ పథకం వారానికొకసారి సబ్‌స్క్రిప్షన్లు మరియు రిడెంప్షన్ల సౌకర్యాన్ని అందిస్తుంది. తద్వారా, "సంస్థాగత స్థాయి భద్రత"తో పాటు, పెట్టుబడిదారులకు తగిన లిక్విడిటీ కూడా లభిస్తుంది.

**భారత్‌లో బంగారం ట్రేడింగ్ పర్యావరణ వ్యవస్థకు ఊతం: ఐ.ఐ.బి.ఎక్స్. ప్రాధాన్యం**

అర్థ భారత్ ఫిన్‌మెట్ ఫిజికల్ గోల్డ్ ఫండ్ ప్రారంభం కేవలం ఒక కొత్త పెట్టుబడి ఉత్పత్తి ఆవిష్కరణ మాత్రమే కాదు; భారత్‌లో బంగారం ట్రేడింగ్‌కు సంబంధించిన సమగ్ర పర్యావరణ వ్యవస్థ (ఎకోసిస్టమ్) అభివృద్ధికి ఉద్దేశపూర్వకంగా తీసుకున్న కీలక ముందడుగు కూడా. భారత్‌లోని తొలి అంతర్జాతీయ బులియన్ ఎక్స్ఛేంజ్ అయిన ఇండియా ఇంటర్నేషనల్ బులియన్ ఎక్స్ఛేంజ్ (ఐ.ఐ.బి.ఎక్స్.)ను 2022 జూలైలో గిఫ్ట్ సిటీలో ప్రారంభించారు. అయితే, స్థిరమైన ట్రేడింగ్ పరిమాణాలను సాధించడంలో అది ఇప్పటివరకు సవాళ్లను ఎదుర్కొంటోంది. 2022--23 ఆర్థిక సంవత్సరంలో ట్రేడింగ్ పరిమాణం 411 కిలోగ్రాములు ఉండగా, అది 2024--25 ఆర్థిక సంవత్సరంలో 92 టన్నులకు పెరిగింది. అయితే, 2025--26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ట్రేడింగ్ పరిమాణం కేవలం 600 కిలోగ్రాములకు మాత్రమే పరిమితమైంది.

ముఖ్యంగా, ఇప్పటివరకు ఐ.ఐ.బి.ఎక్స్.లో జరిగిన ట్రేడింగ్‌లో దాదాపు మొత్తం కార్యకలాపాలు నగల తయారీదారుల దిగుమతుల ఆధారిత వాణిజ్య లావాదేవీలే. ఆర్థిక ఆస్తిగా బంగారాన్ని కలిగి ఉండే సంస్థాగత పెట్టుబడి నిధుల భాగస్వామ్యం దాదాపు లేదు. అర్థ భారత్ ఫిన్‌మెట్ ఫిజికల్ గోల్డ్ ఫండ్ ఐ.ఐ.బి.ఎక్స్.లో భౌతిక బంగారాన్ని కలిగి ఉండే తొలి పెట్టుబడి నిధిగా నిలవనుంది. దీని ద్వారా ఐ.ఐ.బి.ఎక్స్.లో ఒక కొత్త తరహా భాగస్వామి ప్రవేశించడంతో పాటు, స్వల్పకాలిక దిగుమతి లావాదేవీలకు బదులుగా దీర్ఘకాలిక సంస్థాగత పెట్టుబడి ప్రవాహాలు అనే కొత్త డిమాండ్‌కు నాంది పలుకుతుంది. "ఐ.ఐ.బి.ఎక్స్.ను ప్రపంచ స్థాయి బంగారం ట్రేడింగ్ మరియు నిల్వ మౌలిక సదుపాయంగా రూపొందించారు. ఇది నియంత్రిత వ్యవస్థతో, పారదర్శక విధానాలతో, ఎల్.బి.ఎం.ఎ. ప్రమాణాలకు అనుగుణంగా పనిచేస్తుంది. అయితే, ఏ మౌలిక సదుపాయం అయినా నిరంతర వినియోగం ఉన్నప్పుడే దాని పూర్తి సామర్థ్యాన్ని చాటుకోగలదు. మా ఫండ్, ఐ.ఐ.బి.ఎక్స్. మరియు ఐ.ఐ.డి.ఐ. భద్రతా నిల్వ కేంద్రాలను దిగుమతుల కోసం కాకుండా, బంగారాన్ని దీర్ఘకాలిక ఆర్థిక ఆస్తిగా నిల్వ ఉంచేందుకు వినియోగించే తొలి సంస్థాగత పెట్టుబడి సాధనంగా నిలుస్తుంది. ఇది ఇతర ఫండ్ మేనేజర్లు, ఫ్యామిలీ ఆఫీసులు, సంస్థాగత పెట్టుబడిదారులు కూడా ఇదే మార్గాన్ని అనుసరించేందుకు ప్రేరణ కలిగిస్తుందని మేము ఆశిస్తున్నాం. తద్వారా, గిఫ్ట్ సిటీని కేవలం బంగారు ఆభరణాల దిగుమతుల కేంద్రంగా కాకుండా, ప్రపంచ స్థాయి గోల్డ్ ఫైనాన్స్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న అసలు లక్ష్యం నెరవేరుతుంది," అని సావ్రికర్ తెలిపారు.

# బోడుప్పల్ దాడి ఘటనలో మిగతా నిందితుల అరెస్ట్ ఎప్పుడు...?

### - దాడికి పాల్పడ్డ వారిని కాపాడుతున్నది ఎవరు...?
### - కేసు నమోదై రోజులు గడుస్తున్నా అరెస్టులు ఎక్కడ...?
### - చట్టం ముందు అందరూ సమానమేనా

మేడిపల్లి జూలై 4(ప్రజాకలం న్యూస్)

బోడుప్పల్ దేవేందర్ నగర్‌లో జరిగిన దాడి ఘటనకు సంబంధించి కేసు నమోదై రోజులు గడుస్తున్నప్పటికీ, పలువురు నిందితులు ఇప్పటికీ పరారీలో ఉండడం తీవ్ర చర్చకు దారితీసింది. దర్యాప్తు జరుగుతోందని పోలీసులు చెబుతున్నప్పటికీ, ప్రధాన నిందితులు ఇంకా పోలీసుల అదుపులోకి రాకపోవడంపై బాధిత కుటుంబంతో పాటు స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా వినిపిస్తున్న ప్రచారం ప్రకారం,ఈ ఘటనకు ప్రధాన సూత్రధారులుగా భావిస్తున్న ముగ్గురు వ్యక్తులు ఎలాంటి భయం లేకుండా ఇతర ప్రాంతాల్లో తిరుగుతూ,టూర్లు ఎంజాయ్ చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసులు నిజంగా వారిని వెతుకుతున్నారా? లేక కేవలం దర్యాప్తు పేరుతో కాలయాపన చేస్తున్నారా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. దర్యాప్తులో భాగంగా చట్టబద్ధమైన విధానంలో మొబైల్ కాల్ డీటెయిల్ రికార్డులు (జణ=), లొకేషన్ విశ్లేషణ వంటి సాంకేతిక ఆధారాలను వినియోగిస్తే పరారీలో ఉన్న నిందితుల ఆచూకీ సులభంగా లభించే అవకాశం ఉందని కొందరు అభిప్రాయపడుతున్నారు. అయితే పోలీసులు ఆ దిశగా తగిన చొరవ చూపడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**సాంకేతిక యుగంలోనూ నిందితులు దొరకకపోవడం ఆశ్చర్యమేనా?**

సీసీ కెమెరాలు, మొబైల్ టవర్ లొకేషన్లు, డిజిటల్ ఆధారాలు అందుబాటులో ఉన్న ఈ రోజుల్లోనూ నిందితులను గుర్తించలేకపోవడం సహజమేనా అనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. సాంకేతికంగా బలమైన దర్యాప్తు జరిగితే నిజాలు త్వరగా బయటపడతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ కేసులో కొందరు రాజకీయ నాయకులు నిందితులకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అదే కారణంగా దర్యాప్తు వేగం తగ్గిందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేదు.

**బాధిత కుటుంబంలో భయాందోళనలు**

ప్రధాన నిందితులు ఇంకా అరెస్టు కాకపోవడంతో బాధిత కుటుంబం తీవ్ర ఆందోళనలో ఉందని సమాచారం. నిందితులు బయట తిరుగుతున్నారనే ప్రచారం కారణంగా మళ్లీ ఎలాంటి ఘటన జరుగుతుందోననే భయం వారిని వెంటాడుతోందని స్థానికులు చెబుతున్నారు.

**చట్టం ముందు అందరూ సమానమేనా?**

సామాన్య ప్రజల విషయంలో వేగంగా స్పందించే పోలీసులు, ఈ కేసులో మాత్రం ఎందుకు అదే వేగాన్ని చూపడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. చట్టం ముందు అందరూ సమానమే అయితే, ఈ కేసులోనూ అదే సూత్రం అమలు కావాలని ప్రజలు కోరుతున్నారు.

నిందితులు అందుబాటులో ఉన్నప్పటికీ అరెస్టులు జరగడం లేదనే ఆరోపణలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దీనివల్ల పోలీసు శాఖ పనితీరుపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అనుమానాలకు తెరపడాలంటే దర్యాప్తులో వేగం పెంచి, చట్టప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలన్న డిమాండ్**

ఈ కేసులో ఉన్నత పోలీసు అధికారులు స్వయంగా జోక్యం చేసుకుని దర్యాప్తు పురోగతిని సమీక్షించాలని, పరారీలో ఉన్న నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్టం ముందు నిలబెట్టాలని స్థానికులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కేసు నమోదు చేయడం ఒక్కటే సరిపోదని, నిందితులను చట్టం ముందు నిలబెట్టి బాధితులకు న్యాయం చేయడమే పోలీసు శాఖ అసలు బాధ్యత అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ కేసులో తీసుకునే తదుపరి చర్యలే పోలీసు శాఖపై ప్రజల విశ్వాసాన్ని నిర్ణయిస్తాయని స్థానికులు పేర్కొంటున్నారు.

# చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్ నియామకం

మేడ్చల్,జూలై 4(ప్రజాకలం న్యూస్)



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సిఫారసుతో, నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్‌ను మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. అలాగే, పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ చిలుకానగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండాలి

### స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో పార్టీ బిఎల్ఏ లు ఒక సైనికుడిలా పని చేయాలి
### మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపు

మహేశ్వరం, జులై 04, (ప్రజా కలం)

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండేలా, అలాగే 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు నూతన ఓటర్లుగా నమోదు అయ్యేలా బూత్ స్థాయిలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా పని చేయాలని సబితా ఇంద్రారెడ్డి గారు అన్నారు.శనివారం రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, నూతన ఓటర్ల నమోదు జరిగేలా పార్టీ బి ఎల్ ఏ లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) ప్రక్రియలో బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ ఓ లు)తో సమన్వయం చేసుకుంటూ, పార్టీ బి ఎల్ ఏ లు, పార్టీ ఏజెంట్లు, గ్రామ అధ్యక్షులు నిరంతరం ఓటర్లకు అందుబాటులో ఉండాలని అన్నారు. పార్టీ బి ఎల్ ఏ ల పనితీరును ఫోన్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వారికి అవసరమైన సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు.ఇంటింటికీ వెళ్లి నూతన ఓటర్ల వివరాల సేకరణ, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ధ్రువీకరణ ప్రక్రియ, అవసరమైన పత్రాల పరిశీలన తదితర అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, దోషరహితంగా రూపొందించడమే లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం కొనసాగుతున్నందున, ూ×= ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి అర్హుడైన ఓటరును జాబితాలో నమోదు చేయాలని అన్నారు. అలాగే మరణించినవారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, డూప్లికేట్ నమోదులను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తొలగించే విషయంలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని అధికారుల దృష్టికి, అలాగే పార్టీ మండల అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లాలని



సూచించారు.ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని, ఫారాల నింపడంలో పార్టీ కార్యకర్తలు సహకరించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు నిష్పాక్షికంగా విధులు నిర్వహించాలని సూచించారు.

# బిజెపి నాయకుల అరెస్టును ఖండించిన బీజేపీ రాష్ట్ర కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి

మహేశ్వరం, జులై 04, (ప్రజా కలం)

బంగ్లాదేశ్ బర్మా దేశం నుండి అక్రమంగా తెలంగాణలోని గ్రేటర్ హైదరాబాద్‌లో వేలాదిగా తిష్ట వేసిన రోహింగ్యాలను తక్షణమే తిరిగి వెనక్కి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాలపై అనేక పర్యాయాలు బీజేపీ సమిష్టిగా అందరం కలిసి ఉద్యమాలు చేస్తే, ఈనాడు పంపకుండా ఎంఐఎం పార్టీ, ఎంబిటీ పార్టీ మతశక్తులు బీజేపీ వారిని రెచ్చగొట్టి సవాలు విసురుతా ఉంటే, సవాలు స్వీకరించి వెళ్తే అందెల శ్రీరాములు యాదవ్, నిరంజన్ యాదవ్, ఇతర కార్యకర్తలను అరెస్ట్ చేయుడం పోలీసులు అతిఉత్సాహం తో మంచి పద్ధతి కాదని ఈ సందర్భంగా తెలుపుతూ, బీజేపీ నాయకుల అరెస్ట్‌ను



ఖండిస్తున్నామని బీజేపీ రాష్ట్ర కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఎంఐఎం, ఎంబీటీ , ఇతర మత శక్తులు రెచ్చ గొట్టడం మంచిది కాదని చెప్పి, అన్నారు. అదే విధంగా ఎంఐఎం పార్టీ, ఎంబిటీ పార్టీలు మద్దతును రెచ్చగొడితే చూస్తూ ఊరుకోలేమనీ కోలన్ శంకర్ రెడ్డి హెచ్చరించారు.




## కొనసాగుతున్న సహకార వారోత్సవాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 4 ప్రజా కలం : ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గత రెండు రోజులుగా అంతర్జాతీయ సహకార వారోత్సవాలు కొనసాగుతున్నాయి. వారోత్సవాల్లో భాగంగా శనివారం సహకార జెండాను సొసైటీ అధ్యక్షుడు ఏగుల నర్సింలు డైరెక్టర్లతో కలిసి ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ మత్తమాల ప్రశాంత్ గౌడ్, డైరెక్టర్లు సూర్యప్రకాష్, బాలరాజు, నారాయణ, గోపికృష్ణ, కార్యదర్శి విశ్వనాథం, సిబ్బంది సత్యనారాయణ, సాయిబాబా, క్రిష్ణ పాల్గొన్నారు.

## అయిదుగురు జూదరుల పట్టివేత కేసు నమోదు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 4 ప్రజాకలం : ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా జూదం ఆడుతున్న ఐదుగురిని పట్టుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూదం ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం వారిపై దాడి చేశామన్నారు. ఇందులో అయిదుగురు వ్యక్తులును అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 21,350 రూపాయల నగదు, ఐదు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని ఆయన సూచించారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి చట్ట వ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు తెలియ జేయాలన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తన్నీరు శ్రీనివాస్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టిడబ్ల్యూజేఎఫ్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ కు చెందిన తన్నీరు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నగరంలోని అంబర్ పేటలోని అలీ కేఫ్ చౌరస్తా పద్మావతి డీపీ రెడ్డి హాల్ (కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్)లో జరిగిన టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశానికి ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్లు, మాజీ ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు. ఈసందర్భంగా



సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఫెడరేషన్ పరిస్థితి- పరిణామాలపై చర్చించారు. అదే విధంగా జిల్లా కోర్టు, హైకోర్టులలో నడుస్తున్న కేసుల వివరాలు-వాటి పరిస్థితిపై విశ్లేషించారు. దీంతోపాటు జిల్లాలలో సభ్యత్వ నమోదు, జిల్లాల మహాసభల నిర్వహణపై చర్చించారు. జిల్లా మహాసభల అనంతరం రాష్ట్ర మహాసభలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. టిడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తన్నీరు శ్రీనివాసును రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. అంచలంచలుగా ఎదిగిన తన్నీరు శ్రీనివాస్ మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ కు చెందిన తన్నీరు శ్రీనివాస్ జర్నలిస్ట్ నాయకులుగా అంచలంచలుగా ఎదిగారు. ఫెడరేషన్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. తన్నీరు శ్రీనివాసును రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా శాఖలు హర్షం వ్యక్తం చేశాయి. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని పలువురు జర్నలిస్టులో ఆకాంక్షించారు. నిత్యం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పరితపించే శ్రీనివాస్ కు సముచిత స్థానం కల్పించారన్నారు. ఈసందర్భంగా తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య, జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, నేషనల్ కౌన్సిల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం మరింత చిత్తశు ద్ధితో కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

## బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో నూతన బోర్‌వెల్ మోటర్ ప్రారంభం

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి నూతన బోర్‌వెల్ మోటర్ ఏర్పాటు చేశారు. గతవారం కాలనీవాసులు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై వెంటనే



స్పందించిన కోలన్ హన్మంత్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి, కాలనీలో ఉన్న ఐదు బోర్‌వెల్ ప్రెస్సింగ్ అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు కొత్త మోటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయన సూచనల మేరకు అధికారులు వెంటనే స్పందించి, శనివారం నూతన బోర్‌వెల్ మోటర్‌ను కాలనీకి అందించి ఏర్పాటు కార్యక్రమాన్ని 295 డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ గౌడ్, 19వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి, సీనియర్ నాయకులు నర్సారెడ్డి, బాల్‌రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎస్సీ సెల్ కన్వీనర్ సాల్మన్ రాజ్, ఎస్సీసెల్ అధ్యక్షులు సురేష్, పోచి మహేష్, ఫిషర్మెన్ ప్రెసిడెంట్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దయానంద్, మహిళా నాయకులు హేమలత, కమలమ్మ, రజియా, సోమరాజు, వెంకటేష్, రాజు, బాలరాజు, శ్రీనివాసు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.




# అనురాగ్ యూనివర్సిటీ వార్షిక స్నాతకోత్సవం

## -2,789 మంది విద్యార్థులకు పట్టాల ప్రదానం

### అట్టడుగు స్థాయి ఆవిష్కర్త, పద్మశ్రీ చింతకింది మల్లేశంకు గౌరవ డాక్టరేట్ ప్రదానం

### - సుస్థిరత, సాంకేతికత మరియు తయారీ రంగాలకు చెందిన ప్రముఖుల సమక్షంలో ఘనంగా స్నాతకోత్సవ వేడుక

హైదరాబాద్, జూలై 04 (ప్రజా కలం ప్రతినిధి) అనురాగ్ యూనివర్సిటీ తన 3వ వార్షిక స్నాతకోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. ఇంజినీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్, సైన్సెస్ మరియు అగ్రికల్చర్ విభాగాల్లో చదువు పూర్తి చేసిన మొత్తం 2,789 మంది విద్యార్థులకు యూనివర్సిటీ పట్టాలను ప్రదానం చేసింది. విద్యార్థుల చదువులో ఈ ముఖ్యమైన ఘట్టాన్ని జరుపుకోవడానికి పట్టాలు అందుకున్న విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, అధ్యాపకులు మరియు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ స్నాతకోత్సవంలో డిగ్రీ అందుకున్న 2,789 మంది విద్యార్థులలో, బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ (B.Tech) పూర్తి చేసిన వారు 2,193 మంది మరియు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (Ph.D) పట్టా పొందిన వారు 44 మంది ఉన్నారు.

అలాగే మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (155), మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (90), బ్యాచిలర్ ఆఫ్ ఫార్మసీ (88), బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (74) విద్యార్థులకు కూడా డిగ్రీలను ప్రదానం చేశారు. వీటితో పాటు ఫార్మసీ, టెక్నాలజీ, అగ్రికల్చర్ మరియు మేనేజ్‌మెంట్ విభాగాల్లోని పలు పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు డాక్టరల్ ప్రోగ్రామ్ల విద్యార్థులకు కూడా పట్టాలు అందించారు. పద్మశ్రీ చింతకింది మల్లేశానికి అనురాగ్ యూనివర్సిటీ.. గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఆయన ఒక ప్రముఖ గ్రాస్‌రూట్ ఇన్నోవేటర్. ఎన్నో త్యాగాలు మరియు కష్టాల నుంచి పుట్టిన ఆయన... నేత ఆవిష్కరణ, చేనేత పరిశ్రమలోని లెక్కలేనంత మంది నేతన్నల మరియు కార్మికుల జీవితాలను మార్చివేసింది. ఆయనను గౌరవించడం ద్వారా, కరుణ, పట్టుదల మరియు సమాజ సేవలో వేళ్లూనుకున్న ఆవిష్కరణల స్ఫూర్తిని యూనివర్సిటీ వేడుకగా జరుపుకుంది. అనురాగ్ యూనివర్సిటీ చైర్మన్ మరియు జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... 2026 బ్యాచ్ విద్యార్థులను అభినందించారు. ఏఐ రాకతో ఉద్యోగాలు పోతాయని భయపడాల్సిన అవసరం లేదని, ఏఐ సాధనాలను నేర్చుకున్న వారే భవిష్యత్తులో ముందుంటారని ఆయన స్పష్టం చేశారు.

ఎనిమిదేళ్ల క్రితమే తెలంగాణలో మొట్టమొదటిసారిగా బీటెక్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సును ప్రారంభించిన ఘనత తమ యూనివర్సిటీదేనని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులు, అధ్యాపకులు మరియు పాఠ్యాంశాల్లో కూడా ఏఐని భాగం చేస్తూ, అధునాతన సాంకేతిక విద్యను అందించడానికి యూనివర్సిటీ నిరంతరం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఈ స్నాతకోత్సవానికి సీఐఐ(CII) చైర్మన్ మరియు రీ సస్టైనబిలిటీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌతం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పట్టా అందుకున్న విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనురాగ్ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ యూబీ దేశాయ్ మాట్లాడుతూ, పట్టాలు పొందిన విద్యార్థులను, వారి కుటుంబ సభ్యులను అభినందించారు. సాంకేతిక నైపుణ్యంతో పాటు సామాజిక బాధ్యత కలిగిన ఇంజినీర్లు మరియు నిపుణులను తీర్చిదిద్దడమే యూనివర్సిటీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మహీంద్రా అండ్ మహీంద్రా, ధ్రువ స్పేస్, క్వాల్‌కం, సెలరైట్ సిస్టమ్స్, ఆర్వీ, డెలాయిట్, పీడబ్ల్యూసీ, పెప్సికో, ఎల్‌టిఐమైండ్‌ట్రీ, సిమెన్స్ మరియు కార్వీ ఫిన్‌టెక్ సంస్థల ప్రతినిధులు గౌరవ అతిథులుగా హాజరయ్యారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనది

### ఎస్ఐఆర్ పర్యవేక్షణ కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి,మంద సంజీవరెడ్డి



మేడిపల్లి జూలై 4(ప్రజాకలం న్యూస్) మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ప్రత్యేక సంక్షిప్త సవరణ సర్ ప్రక్రియ చురుకుగా కొనసాగుతుంది.ఈ నేపథ్యంలో బోడుప్పల్ పోలింగ్ బూత్ నెంబర్ 426 లో బిఎల్ఎ మైసగల్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో మల్కాజ్గిరి బిఆర్ఎస్ కంటెస్టెడ్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి,మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి,సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్ తదితరులు పాల్గొని ఎస్ఐఆర్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఓటర్లకు ఎస్ఐఆర్ ఫారాలను అందించారు.ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి,మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాల్లో ఏవైనా మార్పులు ఉంటే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు వెంటనే ఓటును నమోదు చేసుకోవాలని, అర్హత ఉన్న వారి ఓట్లు తొలగిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని బి ఎల్ ఏ, బి ఎల్ వో లకు సూచించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ,నాయకులు కొత్త చక్రపాణి గౌడ్, బొమ్మక్ విశ్వనాథ్, ఉప్పరి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణలో వేగం..

### ప్రతి ఓటు విలువైనదే.. ప్రజలకు నిజాముద్దీన్ బాబా పిలుపు..

పటాన్‌చెరు, జూలై 4 (ప్రజా కలం) ప్రతినిధి ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం వేగవంతమైంది ఈ కార్యక్రమంలో భాగంగా కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ నిజాముద్దీన్ బాబా బూత్ స్థాయి అధికారులు సాయి కిరణ్, సాయిరామ్‌లతో కలిసి 277, 279 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇంటింటికీ వెళ్లి గృహ గణన దరఖాస్తు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాలో పేరు నమోదు, వివరాల సవరణ, చిరునామా మార్పు, పేరు తొలగింపు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు గృహ గణన దరఖాస్తు పత్రాలను పూర్తి చేసి నిర్ణీత గడువులోపు సమర్పించాలని కోరారు. మహమ్మద్ నిజాముద్దీన్ బాబా మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమైన



దని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉండేలా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు..

## కాచిగూడ కమేళాలో కాంట్రాక్ట్ పద్ధతి తొలగించాలి..

### -ఎంబిటి వ్యవస్థాపక అధ్యక్షుడు అంజదుల్లా ఖాన్ డిమాండ్

హైద్రాబాద్ జూలై 4(ప్రజాకలం న్యూస్) కాచిగూడ కమేళాలో కాంట్రాక్ట్ పద్ధతిని తొలగించాలని ఎంబిటి వ్యవస్థాపక అధ్యక్షుడు అంజదుల్లా ఖాన్ డిమాండ్ చేశారు. శనివారం కమేలాలో పర్యటించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమేళాలో కాంట్రాక్టర్ అన్యాయంగా డబ్బులను వసూలు చేస్తున్నారని కమేలా మొత్తం చెత్తా చెదారంతో నిండిపోయి ఉందని అసహనం వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి అధికారులు చిన్నపాటి హోటళ్లపై శుభ్రం లేకపోతే హోటళ్లను సీజ్ చేయడం తప్ప ఇక్కడ జరుగుతున్న తథంగాన్ని ఎందుకు చూడడం లేదని ప్రశ్నించారు. తక్షణమే జిహెచ్ఎంసి అధికారులు స్పందించి కమేల కాంట్రాక్టర్ పద్ధతిని రద్దుచేసి తమ ఆధీనంలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## నూతన జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ హైమావతి

సిద్దిపేట:04జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి) సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కోర్టు కాంప్లెక్స్‌లో శనివారం నూతన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుదర్శన్‌ను జిల్లా కలెక్టర్ కె. హైమావతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తికి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా జరిగిన ఈ భేటీలో జిల్లాకు సంబంధించిన న్యాయ పరిపాలన, న్యాయ సేవలు,పరస్పర సమన్వయంతో చేపట్టాల్సిన అంశాలపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుదర్శన్, జిల్లా కలెక్టర్ హైమావతితో కొద్దిసేపు చర్చించారు.



# ప్రజలకు కలిసికట్టుగా పనిచేస్తాం

## మండల అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్



భుదాన్ పోచంపల్లి జులై 4 ( ప్రజా కలం )

నూతనంగా ఎన్నికైన పోచంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పు నూతల వెంకటేష్ యాదవ్, శనివారం ఉదయం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బిర్ల ఐలయ్య ను ఆయన క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికీ పార్టీలకు అతీతంగా పనిచేస్తామని సంక్షేమ పథకాలు అందరికి అందే వరకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సమిష్టిగా పనిచేస్తామని, అందరం కలిసికట్టుగా పనిచేస్తే రాష్ట్ర సస్యశ్యామలంగా ఉంటుందని అన్నారు.

# మాజీ ఎంపీ వి. హనుమంతరావును పరామర్శించిన బండారు దత్తాత్రేయ

హైదరాబాద్, జూలై 04 (ప్రజా కలం ప్రతినిధి)

మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ శనివారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (AINU) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న



మాజీ ఎంపీ, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి. హనుమంత రావును పరామర్శించారు.

ఈ సందర్భంగా వైద్యులను అడిగి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వి. హనుమంతరావు త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని పూర్వ వైభవాన్ని సంతరించుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలోని పేదలు, నిరుపేదలు, వెనుకబడిన వర్గాల ప్రజలకు ఆయన గతంలో మాదిరిగానే మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ, ఆయనకు ధైర్యం చెప్పారు.

# దేవస్థానం భూములపై ఉక్కుపాదం

- అక్రమ నిర్మాణాల తొలగింపులో

రాజన్న ఆలయ యంత్రాంగం దూకుడు.

-భీమేశ్వర ఆలయ పరిధిలో ఆక్రమిత షెడ్డు కూల్చివేత

వేములవాడ, జూలై 4 ( ప్రజా కలం ప్రతినిధి): శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం ఆస్తుల పరిరక్షణలో భాగంగా ఆలయ అధికారులు మరోసారి అక్రమ ఆక్రమణదారులపై ఉక్కుపాదం మోపారు.



శనివారం స్వామివారి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వరస్వామి ఆలయ పరిధిలో దేవస్థానం స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన రేకుల షెడ్డును ల్యాండ్ ప్రొటెక్షన్ విభాగం అధికారులు తొలగించారు. భీమేశ్వర ఆలయం సమీపంలోని సులభ్ కాంప్లెక్స్ పక్కన దేవస్థానం భూమిని ఆక్రమించి దుకాణం నిర్వహిస్తున్నట్లు గుర్తించిన అధికారులు ముందుగా పలుమార్లు నోటీసులు జారీ చేసి స్థలాన్ని స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని ఆదేశించారు. అయినప్పటికీ స్పందన లేకపోవడంతో చట్టబద్ధంగా చర్యలు చేపట్టి ఆక్రమిత నిర్మాణాన్ని పూర్తిగా తొలగించారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు మాట్లాడుతూ దేవస్థానం ఆస్తులు కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకలని, వాటి పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఆలయ భూములపై ఎలాంటి ఆక్రమణలను సహించబోమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా అక్రమ నిర్మాణాలపై నిరంతర ప్రత్యేక చర్యలు కొనసాగుతాయని వెల్లడించారు. దేవస్థానం, ప్రభుత్వ భూములపై ఎక్కడైనా ఆక్రమణలు కనిపిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని భక్తులు, స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ తొలగింపు కార్యక్రమంలో రాజన్న దేవాలయ ల్యాండ్ ప్రొటెక్షన్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అంబర్పేట్ లో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు

- మొద్దునిద్ర పోతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- పర్యవేక్షణ కరువవడంతో రెచ్చిపోతున్న అక్రమార్కులు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చే విధంగా అధికారుల తీరు

-అన్నీ తానై అక్రమ నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్న ఓ ప్రముఖ టీవి చానల్ రిపోర్టర్...?



హైద్రాబాద్ జూలై 4(ప్రజాకలం న్యూస్)

జిహెచ్ఎంసి పరిధిలోని అంబర్పేట్ లో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా బౌల అంతస్తుల భవనాలు నిర్మిస్తున్న ప్రభుత్వాధికారులకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతుందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

అవినీతి అక్రమాలు ఎక్కడ జరిగినా ఉపేక్షించేది లేదని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారులు ఆ దిశగా పనిచేసే సందర్భాలు కనిపించడం లేదని వాదనలు వినిపిస్తున్నాయి.

అంబర్పేట్ డివిజన్ ప్రేమ్ నగర్ లోని మదర్సా గల్లీలో నూతనంగా నిర్మిస్తున్న ఓ బహుళ అంతస్తుల భవనానికి ఎలాంటి అనుమతులు లేవనే సమాచారంతో టౌన్ ప్లానింగ్ అధికారులను సంప్రదించగా సమాచారం ఇవ్వకుండా దాటవేస్తున్నారు. ఎంక్వయిరీ చేస్తాం పరిశీలిస్తాం అనుమతులు లేకపోతే నోటీసులు ఇస్తాం వంటి డొంక తిరుగుడు సమాధానాలు చెప్తూ అక్రమార్కులకు సహకరిస్తున్నారని అపవాదను మూట కట్టుకుంటున్నారు టౌన్ ప్లానింగ్ అధికారులు. రోడ్డు పక్కన చిరు వ్యాపారాలు చేసుకునే నిరుపేదల పాలిట ఉక్కు పాదం మోపే మున్సిపల్ అధికారులు ఇంత పెద్ద బౌల అంతస్తుల నిర్మాణం జరుగుతుంటే ఎందుకు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు...?

పేద వాళ్లకు ఒక న్యాయం పెద్ద వాళ్లకు ఒక న్యాయమా అని జనం ప్రశ్నిస్తున్నారు...?అన్నీ తానై అక్రమ నిర్మాణాన్ని ఓ ప్రముఖ టీవి చానల్ రిపోర్టర్ ప్రోత్సహిస్తున్నాడని జోరుగా స్థానికంగా జోరుగా చర్చ జరుగుతుంది.

ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇలాంటి బహుళ అంతస్తుల భవనాలపై ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ నిర్మాణంపై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# టీఆర్ఎస్ కోసం న్యాయపోరాటం చేస్తాం

## పార్టీ పేరు మార్చాల్సిందేనంటూ ఈసీ కవితకు ఆదేశాలు, వెయ్యికి పైగా సవాళ్లు చెప్పిన ఈసీ

హైదరాబాద్, జూలై 04 (ప్రజా కలం ప్రతినిధి)

సొంత పార్టీ స్థాపనతో తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త ప్రస్థానాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) ఊహించని షాక్ ఇచ్చింది. తెలంగాణ రక్షణ సేన (TRS)పేరుతో పార్టీ రిజిస్ట్రేషన్ కోసం ఆమె చేసుకున్న దరఖాస్తుపై ఏకంగా వెయ్యికి పైగా అభ్యంతరాలు వచ్చాయని సీఈసీ వెల్లడించింది. పార్టీ పేరు మార్చాల్సిందేనంటూ ఆదేశాలు జారీ చేసింది. పార్టీ నమోదు ప్రక్రియ ముందుకు సాగాలంటే 15 రోజుల్లోగా మరో మూడు ప్రత్యామ్నాయ పేర్లను తమకు సమర్పించాలని స్పష్టం చేస్తూ కవితకు అధికారికంగా లేఖ రాసింది. నిర్ణీత గడువులోగా కొత్త పేర్లు పంపకపోతే, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే పార్టీ రిజిస్ట్రేషన్ దరఖాస్తును క్లోజ్ చేస్తామని సీఈసీ ఆ లేఖ ద్వార హెచ్చరించింది.

**ఈసీ పై న్యాయపోరాటం-కవిత**

ఈసీ పంపిన లేఖపై కల్వకుంట్ల కవిత స్పందించారు. ఎన్నికల సంఘం లేఖలో పేర్కొన్న అభ్యంతరాలకు ఇప్పటికే రాతపూర్వక సమాధానాలు ఇచ్చామని తెలిపారు. ఈసీ కోరినట్లుగా ప్రత్యామ్నాయంగా కొత్త పేర్లను పంపే ప్రసక్తే లేదని ఆమె తేల్చిచెప్పారు. తెలంగాణ రక్షణ సేన పేరు పైనే తాము ముందుకు వెళ్తామని, ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం పై కోర్టుకు వెళ్లి న్యాయపోరాటం చేయడానికైనా సిద్ధమని కవిత స్పష్టం చేశారు.

ఈసీ కవిత సాగుతున్న వ్యవహారం,ఇలా ఉంటే..ఈ ఏడాది ఫిబ్రవరిలో కవిత తన కొత్త పార్టీ కోసం తెలంగాణ రాష్ట్ర సేన, తెలంగాణ జాగృతి,తెలంగాణ రాష్ట్ర జాగృతి, తెలంగాణ ప్రజా శక్తి అనే ఐదు పేర్లను ఈసీకి ప్రతి పాదించారు. ఆతర్వాత ఏప్రిల్ 25న మునీరాబాద్‌లో భారీ ఎత్తున నిర్వహించిన ఆవిర్భావ సభలో...తమ పార్టీ పేరు తెలంగాణ రాష్ట్ర సేన అని కవిత స్వయంగా ప్రకటించి,పార్టీ జెండాను కూడా ఆవిష్కరించారు. ఆ తర్వాత కేవలం మూడు రోజుల వ్యవధిలోనే ఏప్రిల్ 28న ఈ పేరును తెలంగాణ రక్షణ సేనగా మారుస్తూ,ఈ పేరు పై నెల రోజుల్లోగా ప్రజల నుంచి అభ్యంతరాలు కోరుతూ పత్రికల్లో నోటిఫికేషన్ ఇవ్వాలని ఈసీ ఆదేశించింది. మూడు రోజుల్లోనే రాష్ట్ర సేన కాస్త రక్షణ సేనగా ఎందుకు మారిందనే దానిపై అప్పట్లో పెద్ద ఎత్తున చర్చ నడిచింది. తాజాగా తెలంగాణ రక్షణ సేన పేరుతోనే కవిత కేడర్‌ను సమాయత్తం చేస్తూ ప్రజా క్షేత్రంలో పోరాటాలు నిర్వహిస్తుండగా... ఇప్పుడు ఏకంగా వేల సంఖ్యలో అభ్యంతరాలు వచ్చినట్లు ఈసీ స్పందన నేపథ్యంలో కవిత తీవ్రంగా స్పందించారు. టీఆర్ఎస్ పేరును దక్కించుకోవడానికి కవిత భీష్మించింది. అసలు టీఆర్ఎస్ కవితకు దక్కుతుందా? లేదా?



అనేది తాజాగా ఉత్కంఠగా మారింది. న్యాయ పోరాటం చేసినా కవితకు న్యాయం జరగపోతే.. ప్రత్యామ్నాయలపై కవిత క్యాంప్ కసరత్తులు చేస్తున్నట్లు సమాచారం. గతంలో ఈసీకి ఇచ్చిన ఐదు పేర్లను మళ్లీ తెరమీదికి తీసుకుస్తుందా అన్న అనుమానం తెరమీదికి వస్తుంది.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com